# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

ఆదివారం 19 నవంబర్ 2023 : పేజీలు 11


## సమిష్టి కృషితోనే ఫలితం సాధ్యం :ఎమ్మెల్యే చింతల



**కలికిరి మేజర్ న్యూస్ :** సమిష్టి కృషితోనే ఫలితం సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వెల్లడించారు. శనివారం తిరుపతి రోడ్డు నందుగల అజయ్ ఫంక్షన్ హాల్ నందు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి సైనికులుగా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుంది అని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ముస్లిం మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అనేక రకాల సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి పథకాలు అందజేసి అమలు చేయడం జరిగిందని కనుక రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని, ఎంపీ మిథున్ రెడ్డిని గెలిపించి జగనన్నను మళ్ళీ సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ పరిశీలకుడు సహదేవరెడ్డి, జెడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, సింగల్ విండో చైర్మన్ నల్లారి శ్రీకర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలి

**-పర్మినెంట్ లోక్ అదాలత్ తీర్పు..సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానం**

**-పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్**




**కడప మేజర్ న్యూస్:** పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ఎస్. ప్రసాద్ అధ్యక్షతన పర్మనెంట్ లోక్ ఆధాలత్ న్యాయ సేవలపై ఎస్‌కెఆర్ అండ్ ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, స్టూడెంట్‌కు సిబ్బందికి అవగాహనలి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్‌ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందివ్వడం జరుగుతుందని గౌరవ పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం స్థానిక వివేకానంద ఎస్ మహిళా డిగ్రీ కళాశాల సెమినార్ సమావేశ హాల్ నందు "శాశ్విత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, స్టూడెంట్ కు సిబ్బంది కి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. "పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయపరిష్కారం మిగతా 2లో

## నేడు రాయలసీమ నామకరణ దినం..

# రాయలసీమకు ద్రోహం చేసిన బిజెపి, వైకాపా ప్రభుత్వాలు

**-డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**

**కడప, మేజర్ న్యూస్:** 1928 నవంబర్ 18న నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభ అప్పటివరకు దత్త మండలం గా పిలువబడుతున్న ప్రాంతానికి రాయలసీమ అని నామకరణం చేసిందని కాబట్టి నవంబర్ 18 రాయలసీమ నామకరణ దినమని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు... శనివారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ అనే పేరు ఈ ప్రాంత వాసుల ఆత్మగౌరవానికి, ఆత్మాభిమానానికి ప్రతీక అన్నారు. కేంద్రంలోని మోడీ పాలనలో, రాష్ట్రంలోని జగన్ పాలనలో రాయలసీమకు నవమోసాలు, నవ దోషాలు జరిగాయని తులసిరెడ్డి ఆవేదన చెందారు. ఆ మోసాలు...రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రాయలసీమకు, ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదు. విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం ఏర్పాటు కావలసి ఉండగా ఏర్పాటు కాలేదు.రాష్ట్ర రాజధానిని అమరావతి నుంచి విశాఖకు తరలించాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించడం రాయలసీమకు శాశ్వత నష్టం కలిగిస్తుంది. విశాఖకు పోవాలంటే రాయలసీమ వాసులు తీవ్ర వ్యయ ప్రయాసలకు గురి అవుతారు.శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు ఈ రెండిట్లో ఒకటి రాయలసీమలో ఏర్పాటు చేయాలి అది జరగలేదు. వైకాపా ప్రభుత్వం తన వాటాగా ఇవ్వవలసిన నిధులు విడుదల చేయని కారణంగా రాయలసీమ సమగ్రాభివృద్ధికి



ఉపయోగపడే కడప - పెండ్లిమర్రి- రాయచోటి -మదనపల్లి - బెంగళూరు నూతన రైల్వే మార్గం పనులను రైల్వే శాఖ నిలిపివేసింది. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో కాకుండా విశాఖలో ఏర్పాటు చేయమని జగన్ ప్రభుత్వం కృష్ణా బోర్డుకు లేఖ వ్రాయడం దురదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకాళహస్తి వద్ద మన్నవరం విద్యుత్ పరికరాల పరిశ్రమని ప్రారంభించగా, మోడీ ప్రభుత్వం మూసివేసి నిరుద్యోగుల పొట్ట కొట్టింది. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తే ఎక్కువ నష్టపోయేది రాయలసీమ వాసులే రాష్ట్రంలో 18½ లక్షల వ్యవసాయ మోటార్లు ఉండగా, అందులో 12 లక్షల మోటర్లు రాయలసీమలో ఉన్నాయి. రాయలసీమ సాగునీటి రంగానికి మోడీ, జగన్ ప్రభుత్వం తీరని ద్రోహం మిగతా 2లో

## గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది...?

**-జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్**

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో భాగంగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ ఆధ్వర్యంలో ఇసుకపల్లిలోని మరియు వీరబల్లి టౌన్ నందు గల రోడ్ల దుస్థితికి నిరసన తెలుపుతూ గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది అంటూ డిజిటల్ క్యాంపైన్ కార్యక్రమం చేపట్టారు. రోడ్లపై ఉన్న గుంతల వద్ద నిరసన తెలుపుతూ నాలుగు సంవత్సరాలు దాటిన అధికారంలో ఉండి ఏం చేశారని ప్రశ్నించారు.డిజిటల్ క్యాంపియన్ సందర్భంగా మరమ్మత్తులకు గురైన ఆయా చిత్రాలను పార్టీ కార్యల యాలకు సోషల్ మీడియాలో పంపించారు.అనంతరం అతి కారి దినేష్ సిద్ధవటం మండలంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాల్లో ప్రయాణాలు చేయాలంటే రోడ్లు సక్రమంగా ఉండాల న్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు సక్రమంగా లేక దుమ్ము ధూళిలోనే గుంతలుగా ఏర్పడిన రోడ్లపై భయపడుతూ ప్రయాణించాల్సి వస్తుందన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తే సరిపోదన్నారు.రాష్ట్ర ప్రజలు ప్రయాణ ప్రమాదాల భారిన పడకుండా,గుంతల మయంతో దుమ్ము దూళితో కూడిన విపరీతమైన కాలుష్యం లేకుండా గుంతలు లేకుండా సక్రమైన రహదారులు ఏర్పాటు చేయడము సీఎం బాధ్యతే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం వీరబల్లి మండల ఇంచార్జ్ బానుగోపాల్ రాజు,జిల్లా తెలుగు యువత కార్యదర్శి నేతి రమేష్,జనసేన పార్టీ నాయకులు పంద్రా రంజిత్ కుమార్,కోలటం హరికృష్ణ,గురు,కోట్టే శ్రీహరి, గుగ్గీళ్ళ నాగార్జున,ముత్యాల చలపతి,అబ్బిగారిగోపాల్, మస్తాన్,మల్లికార్జున, మురళి, రత్నం, సాయి, రాము,అనిల్, చిన్నా, తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కులగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**- జేసీ జి. గణేష్ కుమార్**



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** కులగణనపై విస్తృత ప్రచారం కల్పించాలి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కులగణన-2023 జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ తోపాటు డిఆర్వో గంగాధర్ గౌడ్, రాష్ట్ర పీఆర్ ఆర్డీ సలహాదారు నాగార్జున రెడ్డి, రాష్ట్రమైనారిటీ వెల్ఫేర్ సలహాదారు ఎస్. మహ్మద్ బాగ్దాదీ హుసేన్, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ చైర్ పర్సన్ జింకా విజయ లక్ష్మి, రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్ పర్సన్ జి.రమణమ్మ, రాష్ట్ర మైనార్టీ కమిషన్ డైరెక్టర్ హిదాయతుల్లా, రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గజ్జల వెంకట లక్ష్మీ, రాష్ట్ర పూసర్ల కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పి.విజయకుమారి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం, రాష్ట్ర గాండ్ల కులకార్పొరేషన్ డైరెక్టర్ గాయత్రి, దేవంగా కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పెద్ద కార్యక్రమం కులగణన కార్యక్రమం అన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లబ్ది.. అర్హులైన వారందరికీ చేరాలనే సదుద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. మిగతా 2లో

## మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందులలో ఉన్నటువంటి శ్రీ సాయి హెచ్బి గ్యాస్ ఏజెన్సీ, హరిప్రియ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ వారు మహిళల పేరు మీద ఉచితంగా ఉజ్వల పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్లను స్వధనియోగం చేసుకోవాలని బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులివెందుల మండలంలో ఉండే హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ అధికారులతో మాట్లాడడం జరిగినది. రేషన్ కార్డు కలిగిన వినియోగదారులకు ఉజ్వల పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం ఇందులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం హర్షనీయమని. నిత్యవసరాల పెరిగిపోయిన నేపథ్యంలో గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందజేయడం చారిత్రాకమన్నారు అర్హత పొందిన వారికి వెంటనే గ్యాస్ కనెక్షన్ ఏర్పాటు చేయడం మంచి పద్ధతి అన్నారు. మరి కడప జిల్లాలో ఉండే 33 మండలాలు ప్రజలందరూ ప్రధానమంత్రి మోదీ ప్రవేశపెట్టిన ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై నవీన్ గారు పాల్గొనడం జరిగినది.

## పీలేరు ఏ జిల్లాలో ఉన్నదో తెలియని ప్రధానోపాధ్యాయుడు

**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయిలో పీలేరు ప్రముఖ స్థానం ఉంది 1952 నియోజకవర్గాలు ఏర్పడినప్పుడే పీలేరు ను నియోజకవర్గంగా చేసింది. శాసనసభ్యుల ఎన్నికలలో పీలేరు నుండి గెలిచిన పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మంత్రి అయ్యారు. ఇదే నియోజకవర్గము నుండి జిల్లాలు, రాష్ట్రం విభజన కాక మునుపు ఈ నియోజకవర్గానికి చెందిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. పది సంవత్సరాలు మునుపు నియోజకవర్గాల 15 నియోజకవర్గాలు ఉన్న చిత్తూరు జిల్లాలో వాయల్పాడు నియోజకవర్గ తెరమరుగయింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విభజన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో 13 జిల్లాలు ఉన్నాయి. 4-4.2022 ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 26 జిల్లాలుగా విభజించింది ఉమ్మడి కడప జిల్లాను వైయస్సార్ కడప జిల్లా రాయచోటి కేంద్రంగా అన్నమయ్య జిల్లాగా చేసింది అన్నమయ్య జిల్లాలో పీలేరు నియోజకవర్గంలోని పీలేరు కలకడ కె.వి పల్లి మండలాలను రాయచోటి డివిజన్లో కలిపింది. అయితే పీలేరు నెహ్రూ వీధిలో ఉన్న మెయిన్ పాఠశాల 1906 బ్రిటిష్ కాలంలో ప్రారంభించారు. జిల్లాల విభజన తర్వాత పీలేరులోని ప్రతి విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు వీధులలో ఉన్న బోర్డులు అన్నమయ్య జిల్లా అని రాసి ఉంచారు. ఇక్కడ మెయిన్ పాఠశాలలోని ప్రధాన ఉపాధ్యాయుడు మాత్రం పీలేరుచిత్తూరు జిల్లాలోనే ఉందని భ్రమలోనే ఉన్నాడు. అన్నమయ్య జిల్లా అనే రాయడం మరిచాడు అతని వివరణ కోరగా తప్పు సరిదిద్దామని తెలిపారు ఈ పాఠశాలలో సుమారు కోటి రూపాయలతో నాడు నేడు పనులు కూడా జరుగుతున్నాయి.

## బద్వేల్‌లో ఎల్ఈడి స్క్రీన్‌లలో వరల్డ్‌కప్ లైవ్ టెలికాస్ట్



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ ను పెద్ద ఎల్ఈడి స్క్రీన్ లలో బద్వేల్ ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశామని రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ గానుగపెంట రమణమ్మ, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి బంగారు సీనయ్యలు పేర్కొన్నారు.. శనివారం సాయంత్రం వారి నివాస గృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీమిండియా ఆస్ట్రేలియా మధ్య జరగబోయే క్రికెట్ మ్యాచ్ ను అందరూ చూసే విధంగా ఎల్ఈడి పై లైవ్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా,కల్లూరి రమణారెడ్డి, మరియుఆల్ చైర్మన్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు వాటి ఇన్చార్జిలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్స్ ప్రజల అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన నాయిబ్రాహ్మణులు

**కడప మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరు ను కలసిన నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగువగడ్డ రంగయ్య మర్యాద పూర్వకంగా కలసి నాయి బ్రాహ్మణులకు సంగీత వాయిద్యాలు నేర్చుకునేందుకు ఒక కళాశాల కొరకు స్థలం కేటాయించాలని వినతి పత్రం ఇవ్వగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రస్తుత పరిస్థితులలో అన్ని కులాల వారికీ స్థలాలు కావాలంటే ఇవ్వలేని పరిస్థితి, అయిన నగరంలో ఎక్కడైనా ప్రభుత్వ సముదాయాల భవనాలు ఖాళీగా ఉన్నవాటిని గుర్తించి కేటాయిస్తామని హామీ ఇచ్చినందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులందరి తరపున జిల్లా కలెక్టరు కు ఎగువగడ్డ రంగయ్య ప్రత్యేకంగా



కృతజ్ఞత అభినందనలు తెలిపారన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వినతి పత్రాన్ని మున్సిపల్ నగరపాలక సంస్థ కమిషనర్ కు అందజేయమని చెప్పగా కమిషనర్ లేని ఎడల మున్సిపల్ కార్యాలయంలో ఎస్ ఈ కి అందజేయడం జరిగింది అన్నారు.

## రాయలసీమకు ద్రోహం చేసిన బిజెపి, వైకాపా ప్రభుత్వాలు

**(మొదటి పేజీ తరువాయి)**చేశాయి. బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా తగ్గించడమే కాకుండా కేటాయించిన నిధులను కూడా విడుదల చేయలేదు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభు త్వాలు కృష్ణా నదిపై నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను అడ్డుకో వడం లేదు. కృష్ణా నది జలాల పంపిణీని కేంద్ర ప్రభుత్వం గెజిట్లో నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. దీనివల్ల రాయల సీమ ఎడారి అవుతుంది.రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రం లో బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వాన్ని ఓడించి రెండు చోట్ల కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుందని తులసి రెడ్డి అన్నారు. సమావేశంలో కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, అన్వర్ భాష, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, మహమ్మద్ పఠాన్అలీఖాన్, ఉత్తన్న అమర్ సుబ్బరాయుడు వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి)** అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడమైనదన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ.. రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడినదన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా రంగాలకు సంబంధించిన సేవలలో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబంధించి త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చన్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మనెంట్ లోక్ అదాలత్ యొక్క నినాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాలపై వచ్చే ఫిర్యాదులకు.. సంబందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి ? జాతీయ లోక్ అదాలత్ కు పర్మినెంట్ లోక్ అదాలత్ కు గలా వ్యత్యాసం తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ ఆధాలత్ లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అయితే.. లోక్ ఆధాలతో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్ లో పరిష్కరించుకోవచ్చన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698 లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్. పి. మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్. నాగమణి వైస్ ప్రిన్సిపాల్, లెక్చరర్లు, స్టూడెంట్స్, సిబ్బంది, పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్ ఎం. ఆదినారాయణ, ఎం. వి. సుబ్బారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కులగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**(మొదటి పేజీ తరువాయి)** కుల ధృవీకరణ పత్రాలు లేక.. అర్హత ఉన్నా కొందరు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పొందలేకపోతున్నారని.. క్షేత్ర స్థాయిలో ఈ సమస్యలన్నింటినీ పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోందన్నారు. ప్రతి ఒక్క హౌస్ హోల్డ్, వారి కుటుంబం సామాజిక, ఆర్థిక స్థితి, వారి కులవృత్తి, వారి విద్యా అర్హత తెలుసుకుని ప్రభుత్వ పథకాలు ఎంతవరకు ఉపయోగిం చుకోగలుగుతున్నారు? సమాజంలో అన్నికులలకు సమానత్వం తీసుకురావాల్సి ఉండడం లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కులగణన చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి క్యాస్ట్ సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. కులగణనపై అధికారులు, సచివాలయ సిబ్బంది విస్తృత ప్రచారం చేయాలన్నారు. కులాల వారిగా జనాభా యొక్క ప్రస్తుత సామాజిక, విద్య, ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి, సమస్త విధాన నిర్ణయాలు చేపట్టడానికి, అత్యంత ఉపయోగకరమైన పథకాలు రూపకల్పన చేయడానికి, సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందరికీ అందేలా, సమసమాజాన్ని స్థాపించాలనే కులగణన ముఖ్య ఉద్దేశాలను ప్రతి ఒక్కరికి తెలపాలన్నారు. కులగణనలో మనమందరం భాగస్వామ్యం కావాలని, ఈ కార్యక్రమంపై ప్రతి ఒక్కరిలో అవగాహన తీసుకురావాలన్నారు. ఏ ఒక్క హౌస్ హోల్డ్ కులగణనలో మిస్ కాకూడదని, కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ఇందులో కవర్ కావాలన్నారు. కులగణనకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్వే అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కులగణన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే... కులగణనపై ప్రాంతీయ స్థాయి సదస్సును ఈ నెల 28వ తేదీన తిరుపతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులవృత్తుల వారు ఏం చేస్తున్నారో తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దూదేకుల/నూర్బాష కుల (బి.సి) జాతీయ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకేసుల ఖాదర్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఏవైనా జిల్లాలో జరిగే ముస్లిం మైనారిటీ కార్యక్రమాలకు తమకు సమాచారం అందడం లేదని.. మైనారిటీ అధికారులు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనకు తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి దరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా కార్పొరేషన్ డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల నాయకులు కులగణనపై పలు సూచనలు, సలహాలను జేసికి తెలియజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు మధుసూధర్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీపీవో వెంకట్రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిటిడబ్ల్యుఓ, ఎస్సి కార్పొరేషన్ ఈడి డా. హెచ్. వెంకట సుబ్బయ్య, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి, మైనార్టీ కార్పొరేషన్ ఈడి డా. వి.బ్రహ్మయ్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఇమ్రాన్, వివిధ కులాల కార్పొరేషన్ డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విదేశీనాణెములు, కరెన్సీ నోట్లు ప్రదర్శన

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లోని రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయం ఆద్వర్యంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా వసంతపేట మున్సిపల్ హైస్కూలు నందు శనివారం విశ్రాంత ఉపాధ్యాయులు టి. సదాశివా రెడ్డి 210 దేశాల నాణెములు 110 దేశాల కరెన్సీ నోట్లను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలో ఏర్పాటుచేశారు. విద్యార్థులు ప్రదర్శనను ఆసక్తిగా తిల కించారు ప్రదర్శనను ఏర్పాటుచేసి నందులకు రచయిత జంకాసుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, విశ్రాంత తెలుగు పండితులు వి.యం. భాస్కరరాజులు సదాశివారెడ్డి ని అభినందించి. ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంటు ఇబ్రాం సాహెబ్, బాబుశ్రీనివాసుల రెడ్డి డ్రాయింగ్ టీచర్. సుభాష్, రవిబాబు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సేవకుల సేవలు వెల కట్టలేనివి

-నెహ్రూ యువ కేంద్ర రాష్ట్ర డైరెక్టర్ . ఏఆర్.విజయ రావు




**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:**యువత సమాజంలో ఎదిగేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని అలాగే కడప జిల్లా స్వచ్ఛంద సేవకుల సేవలు వెల కట్టలేనివి అని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నెహ్రూ యువ కేంద్ర డైరెక్టర్ శ్రీమతి ఏ. ఆర్ .విజయరావు పేర్కొన్నారు. కడప జిల్లా సందర్శనలో భాగంగా శనివారం నెహ్రూ యువ కేంద్ర ,యూత్ హాస్టల్ నందు వాలంటీర్లు, స్వచ్ఛంద సమాజ సేవకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పులివెందుల ప్రాంతం నుండి మట్టి ని సేకరించి, కడప జిల్లా నోడల్ అధికారి గా అమృత్ కలశాల రూపంలో ఢిల్లీ లో సమర్పించి కార్యక్రమం విజయవంతం చేయడంతో కడప జిల్లా నోడల్ అధికారి మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారికి నెహ్రూ యువ కేంద్ర రాష్ట్ర డైరెక్టర్ ఏఆర్.విజయ రావు చేతులమీదుగా ప్రశంసా పత్రం అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. దేశ సమైక్యతను చాటే ఇంత చక్కని కార్యక్రమం లో భాగస్వామ్యం చేసి స్వచ్ఛంద సంస్థ లకు గౌరప్రదమైన స్థానం కల్పించిన నెహ్రూ యువ కేంద్రం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు అందించే సంక్షేమాలే మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తుంది

-డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మి భార్గవి



**పులివెందుల మేజర్ న్యూస్:** వైకాపా ప్రభుత్వంలో ప్రజల వద్దకే చేరుతున్నటువంటి సంక్షేమాలే రానున్న 2024లో జరగబోవు ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మరియు 22 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి లు శుక్రవారం పెద్ద కొండప్ప సచివాలయం మరియు మారుతి హాల్ సందు తదితర ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వారు ప్రతి గడపగడపకు వెళ్లి గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రతి గడపకు జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి, చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ, 2024 లో మళ్లీ సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది జే సి ఎస్ కన్వీనర్లు మెప్మా సిబ్బంది వైకాపా నాయకులు శ్రీరాములు. సోముడు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన - టిడిపి కూటమిని ఆదరించండి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వచ్చే శాసనసభ ఎన్నికల్లో జనసేన - టిడిపి కూటమిని ఆదరించాలని మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మదనపల్లి మండలం,ఎగువ కురవంక, భువనేశ్వరి నగర్ లో జనసేన- టిడిపి సంయుక్తంగా ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ వైకాపా అరాచక పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించేందుకు జనసేన - టిడిపిలో కూటమిగా ఏర్పడ్డాయన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత,సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్,తులసి శ్రీనివాస్,దారామరి ప్రసాద్,గుమ్మిశెట్టి గోపాలకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి,గని,శంకర,చందు,గుణ,తెలుగుదేశం తరఫున కురువంక మాజీ సర్పంచ్ పసుపులేటి మోహన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి వినోద్ కుమార్,ఈశ్వర్,పెద్ద ఎత్తున జనసేన తెలుగుదేశం సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## సాయినాథ్ శర్మకు ఆత్మీయ ఘనస్వాగతం

**కమలాపురం మేజర్ న్యూస్:**కమలాపురం నియోజకవర్గ ప్రజానాయకుడు నిరుపేదప్రజా సేవకుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ కు చింతకొమ్మదిన్నె మండలం రాజుల తాతయ్యగారి పల్లె లో గ్రామస్థుల అపూర్వ ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామంలో నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో ప్రజలు సాయినాథ్ శర్మ గ్రామంలోకి రాగానే బాజా భజంత్రీలు మోగిస్తూ బాణాసంచ పేల్చుతూ పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానం చాటుకున్నారు. గ్రామంలో వర్షం రావడం కోసమై గ్రామస్థులు సంజీవరాయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సాయినాథ్ శర్మ ను ఆత్మీయ పూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని సాయినాథ్ శర్మ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం సాయినాథ్ శర్మ మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంతటి మంచి కార్యక్రమానికి గ్రామస్థులు తనని పిలవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గ్రామంలో నాగార్జున యాదవ్, సురేంద్ర కట్ల సుబ్రమణ్యం,సుబ్బారాయుడు, రామచంద్ర రెడ్డి, కట్ల సుధాకర్ , నీలపాల సుబ్బ నరసయ్య, నిలపల లక్ష్మీ నరసయ్య , గునుగుండ్ల శివశంకర్ రెడ్డి, గునుకుంట్ల వెంకటసుబ్బారెడ్డి, బుగ్గడి రామచంద్రారెడ్డి రాజశేఖర్ రెడ్డి చింతకొమ్మదిన్నె మండల నాయకులు అమర్నాథ్ రెడ్డి, దేవేంద్ర నాయక్, గౌసులా ,రవి నాయక్ ,విశ్వనాథ్, చెన్న కేశవ ,మోహనకృష్ణ, రామాంజనేయులు, భరత్ వెంకటసుబ్బయ్య,మస్తాన్ రమేష్ నాయక్ ,వెంకటేష్, మల్లికార్జున్, సాయికృష్ణ, యువరాజ్ , రామ్మోహన్ , రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**కమీషనరేట్ ఆఫ్ కాలేజ్ యేట్ ఎడ్యుకేషన్,ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు శనివారం పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్ అధ్యక్షతన అకడమిక్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. అకడమిక్ ఆడిట్ అడ్వైజర్లుగా డాక్టర్ గురివి రెడ్డి , డాక్టర్ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రికార్డుల తనిఖీ నిర్వహించారు.కళాశాలలోని అన్ని విభాగాలను ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రావు గారితో కలిసి అన్ని విభాగాలను క్షుణ్ణ%శీ%గా తనిఖీ చేశారు. 2021-22 మరియు 2022-23 విధ్యా సంవత్సరాలకు సంబంధించిన అన్నీ రికార్డులను పరిశీలించి, కళాశాల పురోగతికి తీసుకోవాల్సిన చర్యలను, తగు సూచనలు చేశారు.కళాశాలకు ఎంతో చరిత్ర ఉన్నదని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో కళాశాల ఉండటం, పిహెచ్డిలు చేసిన వారు లెక్చరర్లుగా ఉండటం, పరిశోధన పేపర్లు కలిగి ఉండటం అభినందనీయమని వారు తెలిపారు. అలాగే కళాశాలలో నేషనల్ సెమినార్స్, వర్క్ షాప్స్ నిర్వహించవలసిన ఆవశ్యకత ఉన్నదని వారు తెలిపారు.అలాగే సమీపంలోని పరిశ్రమలతోనూ, వివిధ రకాల సంస్థలతోనూ యమ్ వో యూ లు చేసుకోని కళాశాలలో విధ్యా ప్రమాణాలు పెంచవలెనని వారు సూచించారు.కళాశాల విధ్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారికి ఉన్నత విధ్యపై అవగాహన కల్పించారు...ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## "జగనన్న గోరుముద్ద" వంట పాత్రలు పంపిణీ




**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** స్థానిక మండలంలోని బండ్లపై, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో శనివారం ప్రభుత్వం అమలు చేస్తున్న "జగనన్న గోరుముద్ద" పథకంలో భాగంగా ప్రభుత్వం సరఫరా చేసిన వంట పాత్రలను పాఠశాల వంట సిబ్బందికి అందజేయడం జరిగింది. పై కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ చంద్రమోహన్, ఉప సర్పంచ్ నాగార్జున చేతుల మీదుగా వంట పాత్రలను పాఠశాల వంట సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పేద విద్యార్థులకు వరం లాంటిదని విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని అన్నారు.నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల, గ్రామస్తుల, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం అవసరమని అన్నారు.అలాగే పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులతో తత్సంబంధాలు నెలకొల్పుకోవాలని అన్నారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు విశ్వనాథ నాయక్ మాట్లాడుతూ ప్రతిరోజు నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. పై కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి, హిందీ పండిట్ రాంబాబు, కృష్ణారెడ్డి,గురుమూర్తి, శోభారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ




**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**జమ్మలమడుగు పట్టణం నేషనల్ అకాడమీ ఆప్ కన్స్ట్రక్షన్ అధ్వర్యంలో వృత్తి విద్యా శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల తో పాటు ఉద్యోగ నియామక పత్రాలను ప్రధానం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మి మరియు జమ్మలమడుగు మునిసిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ ఈ కార్యక్రమం లో పాల్గొన్న బడిగించల చంద్రమౌళి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుచూ. కుటుంబ ఆర్థిక సమస్యలతో చదువు మధ్యలో మానివేసిన యువతి, యువకులకు నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సంస్థనెక్. అప్పటి ప్రభుత్వం భవన నిర్మాణ రంగము లో శిక్షణ ఇచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్షంతో 1996 సంవత్సరంలో ను స్థాపించారన్నారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ప్రతి నియోజక వర్గానికి ఒక సెంటర్ ను, ప్రతి పార్లమెంట్ పరిధిలో ఒక నైపుణ్య శిక్షణా కాలేజీని ఏర్పాటుచేసి యువతలోనైపుణ్యాన్ని పెంపొందించారన్నారు. జమ్మలమడుగు పరిసర ప్రాంతాలలో చదువు మధ్యలో మానివేసిన వారిని గుర్తించి టైలరింగ్,సర్వేయర్,సీసీటీవీ టెక్నీషియన్ వంటి కోర్సుల లో యువతి, యువకులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం అభినందనీయం అని, శిక్షణా ద్వారా పొందిన నైపుణ్యం తో మంచి ఉపాధి అవకాశాలు పొంది మీ కుటుంబాలకు అండగా నిలవాలని యువతకు చుచించారు. ప్రధాన మంత్రి కౌశల్ విశ్వకర్మ సమ్మాన్ యోజన పథకం ద్వారా ఈ నాక్ సెంటర్ లో వివిధ వృతుల పై యువతకు, మహిళలకు శిక్షణా ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి బ్యాంక్ల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ గారు, సెంటర్ ఇంఛార్జి యు చెన్నకేశవులు కోఆర్డినేటర్ మొహమ్మద్ గౌస్, సిబ్బంది పాల్గొన్నారు

## అన్నదాత కష్టాలను గాలికొదిలేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం,సిటియం గ్రామ పంచాయతీలో యువ రైతులతో వ్యవసాయ పొలంలో ముఖాముఖి ద్వారా వారి సాధక బాధకాలు గురించి క్షేత్రస్థాయిలో నేరుగా తెలుసుకోవడం జరిగిందని మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు.శనివారం అయన నర్సరీని సందర్శించి రైతులపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతూ ప్రతిపక్ష వైఖరిని తప్పుబట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో అధికార వైకాపా ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ఎలాంటి ప్రోత్సహకాలు ఇవ్వకపోవడంతో రైతులు కుదేలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.పల్లెల్లో యువత వ్యవసాయంతో బ్రతకలేక పట్టణ,నగరాలకు వలస బాట పట్టడంతో ఇప్పటికే పల్లెలు బోసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ఇటు రాష్ట్రంలో,అటు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రావాలని చెప్పారు.రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ తోనే పునరావృతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వై.సురేంద్ర రెడ్డి,చలపతి,పాలేటి మరియు డాక్టర్ ఎస్.కె.బాషా తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సరఫరాకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్న సర్పంచ్



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు పట్టణంలో తాగునీటి సరఫరాకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నానని తాను సర్పంచ్ గా బాధితులు స్వీకరించి 40 రోజులు కావస్తున్నదని అయినను ఈ 40 రోజులలో ఈ గ్రామంలోని వీధులన్నీ తిరిగి తాగునీటి సరఫరాపై చొరవ తీసుకున్నానని సర్పంచ్ షేక్ జినత్ షఫీ శనివారం తెలిపారు. పట్టణంలోని పెద్ద మఖాను వద్ద గత సంవత్సరంగా ఉన్న నిరుపయోగంగా ఉన్న బోరు మరమ్మత్తు చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించారు. శనివారం మధ్యాహ్నం ఎల్ బి ఎస్ రోడ్ లోని ఎస్సీ మహాల్ ఎదురుగా ఉన్న పంచాయతీ కాంప్లెక్స్ ,పూల దుకాణాల మధ్య ఉన్న బోరు ను మరమ్మత్తులు చేశారు. ఈ బోరు ఆరు నెలలుగా నిరుపయోగంగా ఉన్నది అదే విధంగా పట్టణంలో ఉన్న 14 ఆరో ప్లాంట్లను కూడా ఉదయం పూట తనిఖీ చేస్తూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నానని షఫీ తెలిపారు.

## కుక్కల జనన నియంత్రణ కేంద్రం ఏర్పాటు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక పట్టణంలో పలు వీధులలో కుక్కల బెడదను తగ్గించడం కోసమే కుక్కల జనన నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేశామని శాసన సభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పొట్టిపాడు రోడ్డు లోని డంపింగ్ యార్డ్ నందు కుక్కల జనన నియంత్రణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ప్రొద్దుటూరు ప్రజలకు ఇబ్బంది పెడుతున్న కుక్కల బెడదను తగ్గించడం కోసం మరియు ఆ కుక్కలవల్ల వచ్చే వైరస్‌ను రాకుండా వాటికి వ్యాక్సినేషన్ ఇచ్చుట కొరకు ఈ కేంద్రం ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, 32వ వార్డు కౌన్సిలర్ భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి, 24వ వార్డు కౌన్సిలర్ కమల్ భాషా, 14 వార్డ్ కౌన్సిలర్ జిలాన్ భాష, 9 వార్డు కౌన్సిలర్ మన్యం సత్యం, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కంటి చికిత్సలు ఉచిత పరీక్షలు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక గాంధీ రోడ్ లోని రోటరీ క్లబ్ ఆవరణంలోని రోటరి ఐ హాస్పిటల్ నందు సిబిఐటి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 50 మంది డ్రైవర్లు, క్లీనర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ట్రస్టు సెక్రెటరి ప్రభు, రోటరి ప్రెసిడెంట్ శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేదలకు ఉచిత కంటి పరీక్షలు, అలాగే ఉచిత శస్త్రచికిత్సలు జరుగుతుందని అలగే కొనసాగుతాయని తెలిపారు. కళాశాల యాజమాన్యం రోటరీ క్లబ్ సభ్యులకు, వైద్యులకు అబినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు సూర్యనారాయణరెడ్డి, రామక్రిష్ట, రోటరీ వైద్య సిబ్బంది, సిబిఐటి కళాశాల బృందం పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో నిరంతరం ఆదాయం వచ్చే మోడల్

**లింగాల మేజర్ న్యూస్:**లింగాల మండలం పరిధిలోని అక్కుల గారి పల్లె గ్రామంలో ఐ సి ఆర్ పి గా పని చేస్తున్న యశోద 25 సెంట్లు లో ఏ టి ఎం మోడల్ ను బీజామృతం తో విత్తన శుద్ధి చేసి ఘనజీవమృతం వేసి 22 రకాలు వెరైటీ విత్తనాలు పెట్టించడం జరిగిందన్నారు. వాటిలో విత్తనాలు బెండ,గోరుచిక్కుడు,అలసంద,,చిక్కుడు,బీన్స్,కాకరబీర,గుమ్మడి, సొర,జొన్న, సజ్జ,కొత్తిమీర,పాలకుర,తోట కూర,చుక్క ఆకు,కొయ్యటాకు,ముల్లంగి, బీట్రూట్,క్యారెట్, టమోటా,మిరప, వంగ,అవిసె ఇలా అన్ని 22 రకాలు విత్తనాలు పెట్టించడం జరిగింది. మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మాడల్ యొక్క ముఖ్య ఉద్దేశం 15 రోజుల నుండి ఆకుకూరలతో ఆదాయాన్ని పొందవచ్చని రైతుకు నిరంతర ఆదాయం రావడం వల్ల ఎనీ టైం రైతు డబ్బులు వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, ఎన్ ఎఫ్ ఏ,నరసింహారెడ్డి, యూనిట్ ఇంచార్జ్ యామినీ లత, జయ నాయక్,ఫార్మర్ సైంటిస్ట్ నీలావతి , శోభారాణి, రమణయ్య, సాహితీ, యశోద, పాల్గొన్నారు.




## బాహుబలిలో కుంతల రాజ్యం ఆంధ్రాలో గుంతల రాష్ట్రం

### -టిడిపి ఇన్చార్జిభూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**తెలుగుదేశం– జనసేన ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్రాకు దారేది కార్యక్రమంలో జమ్మలమడుగు నుండి మైలవరం వెళ్లే రోడ్డుపై, జమ్మలమడుగు నుండి తాడిపత్రి కి వెళ్లే దారిలో చిన్న కొమెర్ల దగ్గర ఏర్పడిన గుంతల దగ్గర జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి సెల్ఫీ తీసుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచమంతా రోడ్ల మీద దూసుకెలుతుంటే మన ఆంధ్రాలో మాత్రం ప్రజలు రోడ్ల మీద అడుగు తీసి అడుగు వెయ్యాలన్న, వాహనం తీయాలన్నా, వాహనంలో ప్రయాణం చేయాలన్న నరకం చూస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో కొత్త రోడ్లు వేయకపోగా గుంతలు పడిన రోడ్లకు కనీసం మరమత్తులు కూడా చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఈ గుంతల రోడ్లపై అసలే కాలం చెల్లిన బస్సులను నడుపుతున్న ఆర్టీసీకి ఈ గుంతల రోడ్ల వలన మరింత నష్టం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు బాహుబలి సినిమాలో కుంతల రాజ్యం విన్నారు,ఇప్పుడు ఈ వైసీపీ ప్రభుత్వంలో గుంతల రాజ్యం చూస్తున్నారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ పరిశీలకులు



రామకృష్ణ, జమ్మలమడుగు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అల్లంసూరి, నాగార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, మల్లికార్జున, అంకాల్ మహేష్, గోరిశెట్టి బాబు, రాజశేఖర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రామచంద్రుడు, భాస్కర్, బాబా పీర్,దావీదు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోన ప్రాజెక్టులో నాసిరకం పనులు : సయ్యద్ అహ్మద్

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకాష్ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, కార్యకర్తల తో సమావేశం అయి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు గురించి చర్చించి, అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గానికి జీవనాడి అయిన వాగేటి కోన ప్రాజెక్ట్ ను సందర్శించి ప్రాజెక్ట్ పనులు పరిశీలించారు. ప్రాజెక్టు కట్ట నిర్మాణం నాసిరకంగా ఉందని రాబోయే రోజుల్లో ఎక్కువ వర్షపాతం నమోదు అయితే కట్ట గండి పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని కుప్పాలమ్మ చెరువు ను స్థానికంగా ఉన్న బడా నాయకుల కబ్జా చేశారు అని, స్థానికులు డిసిసి అధ్యక్షులు కు తెలియజేశారు. కబ్జాకు గురి అయిన ప్రభుత్వ భూములు పై కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు మండల అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ అహ్మద్ రెవెన్యూ అధికారులు కు ఫిర్యాదు చేసి ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బాధ్యులు గోసాల దేవి, రాష్ట్ర యస్.సి కన్వీనర్ శాంతయ్య, జిల్లా యస్.సి అధ్యక్షులు మంజునాథ, జిల్లా మీడియా చైర్మన్ నరేష్ ,రైల్వే కోడూరు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, కోడూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు , సమన్వయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వివాదాస్పద జడ్.హెచ్.డి సి.భూముల తనిఖీ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్సీ కాలనీలో ఉమ్మడి కడప జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటసుబ్బయ్య వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు గత కొంతకాలంగా హరిజనవాడలో 15 సెంట్లు స్థలం వివాదం నెలకొంది స్థలాన్ని కొందరు కబ్జా చేసి వేరే వాళ్ళకి అమ్మారని చెప్పి స్థానికులు ఆరోపణలు మేర తెలియ వచ్చింది ఫిర్యాదు మేరకు ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఉమ్మడి కడప జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య జడ్.హెచ్.డి సిపరిధిలో ఉన్న స్థలం గతంలో 25 మంది కోళ్ల ఫారాల కోసం ఇచ్చామని తెలిపారు. అయితే కొందరు ఆక్రమించి అమ్మాకానికిపెట్టారని ఫిర్యాదులు అందాయని తెలిపింది. దీన్ని అమ్మడం గాని కొనడం గాని చేయడం అందుకు ఎవరు పాల్పడదని ఆయన స్థానికులకు సూచించారు. ఆర్డీవో వారు తనిఖీ చేసి అర్హులైన ఎస్సిలకు చెందేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యెదుట కబ్జాదారులు వాగ్వాదానికి దిగడం తో ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కబ్జాదారులు స్థలం తాము కొన్నామని చెప్పడం తో,మీరెవరు కొనడానికి ఇదీ తమ స్థలమని చర్యలు తీసుకుంటామని ఉమ్మడి కడప జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య హెచ్చరించారు.

## నెల రోజులకే విరిగి పోయిన పార్క్ లోని జిమ్, చిన్నారుల ఆట పరికరాలు






**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని రాయచోటి పట్టణంలోని పాత డైట్ హాస్టల్ నందు ఏర్పాటుచేసిన మున్సిపల్ పార్కులో కోటి 53 లక్షలతో ప్రభుత్వం పార్కును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పార్కును రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్. మున్సిపల్ కమిషనర్ చైర్మన్ లు 7.10.23 న ప్రారంభించడం జరిగింది. ఈ పార్క్ లో చిన్నారులు ఆడుకునేందుకుగాను ఆట వస్తువులు మరియు పెద్దవాళ్ళకు జిమ్ పరికరాలు అదేవిధంగా పెద్దవాళ్లు ఉదయం సాయంత్రం వేళల్లో నడిచేందుకు వాకింగ్ ట్రాకు అదేవిధంగా యోగా చేసుకునేందుకు ఇనుప కమ్ములతో ఒక రూము అంతేకాకుండా పార్కులో రకరకాల మొక్కలు రాత్రి వేళలో కళ్ళు మిరు మిట్లు గొలిపేలా విద్యుత్ కాంతిని ఏర్పాటు చేయడం జరిగింది. రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లా అయిన తర్వాత జిల్లాలో కొత్తగా రాయచోటి పట్టణం నందు ఒకే ఒక పార్క్ ను ఏర్పాటు చేయడంతో అక్కడికి ప్రభుత్వ సెలవు దినాలలో తమ పిల్లలను సైతం తీసుకొని అధిక సంఖ్యలో ఎక్కువ జనాభా రావడం వలన పార్కులోని జిమ్ సెంటర్లో కొన్ని మరియు చిన్నారులు ఆడుకునే ఆట వస్తువులలో మరికొన్ని నెల రోజులకే విరిగిపోవడంతో అక్కడికి వచ్చే ప్రజలు రెండు రకాలుగా చర్చించుకుంటున్నారు. పార్క్‌లో లక్షల రూపాయలు విలువ చేసే జిమ్ పరికరాలు మరియు చిన్నారుల ఆడుకునే ఆటల పరికరాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వాటిని అంత నిర్లక్ష్యంగా వదిలేయడం వల్లనే వాటిని ఎలాపడితే అలా ఉపయోగించడంతో విరిగిపోవడం జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా మరికొన్ని రోజుల్లో మిగిలిన వస్తువులు కూడా విరిగిపోయే సూచనలు ఉన్నాయని సంబంధిత మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని ఉన్న వాటినైనా మెయింటెనెన్స్ చేయించి విరిగిపోయిన వాటి స్థానంలో కొత్తవి ఏర్పరచడమా లేక వాటినే మరమ్మతులు చేయించడమా వంటివి చేయించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఎంతైనా ఉందని పార్క్‌కు వచ్చే ప్రజలు తెలుపుతున్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

– ఎమ్మెల్యే నవాజ్ బాషా స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె శాసనసభ్యులు నవాజ్ బాషా అధ్యక్షతన రెడ్డి సంక్షేమ సంఘం సమావేశం డాక్టర్ ఐ.అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో జరిగింది.శనివారం మదనపల్లె పట్టణం స్థానిక పిఅండ్‌టి కాలనీలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నవాజ్ బాషాకు ఘనంగా స్వాగతం పలికి శాలువ,పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు. అలాగే నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ ఐ.అనిల్ కుమార్ రెడ్డిని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ పి.ద్వారకనాథ్ రెడ్డి,ఉపాధ్యక్షులు వి.సాంబ శివారెడ్డి,సహాయ కార్యదర్శులు కె.సుధాకర్ రెడ్డి,వై.గిరిధర్ రెడ్డి, కోశాధికారి ఏ.అంకి రెడ్డి,న్యాయ సలహాదారులు వై.శేషారెడ్డి,ఏ.శివ రామి రెడ్డిప్రముఖ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి,డాక్టర్ శ్రీధర్ రెడ్డి,డాక్టర్ ఆనంద్ కుమార్ రెడ్డి,పట్టణ ప్రముఖులు సదాశివ రెడ్డి, సుబ్బా రెడ్డి,రామి రెడ్డి,రాజారెడ్డి రెడ్డి సోదరులు అభినందనలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేనవాజ్‌బాషా మాట్లాడుతూ రెడ్డిసంక్షేమ సంఘం అభివృద్ధి, అభ్యున్నతికి తన సహాయ,సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.

# షటిల్ బ్యాడ్మింటన్ జేఎన్టీయుఏ జట్టుకు మిట్స్ విద్యార్థుల ఎంపిక

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న ఎం.లయ బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న బి.ఆమోస్ లు షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలో ప్రతిభ కనపరిచి జేఎన్టీయూ అనంతపూర్ ఇంటర్ యూనివర్సిటీ సెలక్షన్లలో యూనివర్సిటీ టీంకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం కర్నూలు రవీంద్రా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన మహిళా మరియు పురుషుల షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలో లయ మరియు ఆమోస్ లు ప్రతిభ కనపరిచి ఎంపికయినట్లు ఆయన అన్నారు.ఎంపికయిన విద్యార్థిలను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,అధ్యాపకులువిద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

– చైర్ పర్సన్ ఉషారాణి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి కోరారు. పులివెందుల పట్టణ పరిధిలోని అహోబిలాపురం ఉన్నత పాఠశాల యందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల బహుళ ప్రయోజనాలు లభిస్తాయన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాలకు వెళ్లే అలవాటును అలవర్చుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా గ్రంథాలయాలను అన్ని రకాల ప్రయోజనాలు కల్పించేలా తీర్చిదిద్దిందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వెళ్లడం వల్ల విజ్ఞానం పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. అందరికీ ఉపయోగపడే పుస్తకాలుగ్రంథాలయాల్లోలభిస్తాయన్నారు.కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్,తొండూరులైబ్రేరియస్వరూపరాణి పాల్గొన్నారు. వారోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి లైబ్రేరియన్ కిరణ్ అభినందనలు తెలియజేశారు.

# గుంతల ఏపీకి దారేది : టీడీపీ నాయకులు నిరసన...



రోడ్డుపై నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో శనివారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు టీడీపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో గుంతల ఏపీకి దారేది అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ములకలచెరువు నుండి తంబళ్లపల్లికి వెళ్లే రోడ్డు నిత్యం రద్దీగా ఉంటూ ఎన్నో ప్రమాదాలకు కారణమవుతుందని ఈ రోడ్డు పై గుంతలు కారణంగా ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయి అన్నారు. తమ ప్రాంతాల్లో రోడ్లపైఉన్న గుంతల కారణంగా.. తాము ఎంతలా ఇబ్బందులు పడ్డామో తెలియజేస్తూ అధ్వానంగా తయారైన రహదా రులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభు త్వానికి తెలిజేసేలా ఆందోళన చేపడుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రహదారులు నిర్మించాలని నాయకులు డిమాండ్‌చేశారు.కార్యక్రమంలో కె.వి రమణ, చిన్న కృష్ణ,కేశవులు, వెంకటస్వామి, కట్ట హరినాథ్, గంగాదేవి,కుల్లాయప్ప,గాండ్ల రెడ్డప్ప, రమణ మూర్తి, జహీర్,బషీర్, శివన్న,రమణారెడ్డి, పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురంలో ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించిన కడప పార్లమెంట్ టిడిపి ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, ఈ సందర్భంగా శనివారం ఆయన ఇచ్చిన వివరాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించడం జరిగిందని అన్నారు, అలాగే వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేయాలని తెలియపరిచారు, టిడిపి తోనే మన రాష్ట్ర అభివృద్ధి అన్నారు.. ఈ కార్యక్రమంలోటిడిపికాపునాయకుడు దాది రామయ్య, కమలాపురం నియోజ కవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మెరీన్ ప్రసాద్, బీసీ నాయకుడు గుజ్జల నారాయణ, రెండవ యూనిట్ ఇంచార్జ్ షేక్ నబి, టిడిపి నాయకులు పాల్గొన్నారు..

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ బియ్యం అందించాలి

ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే తక్షణమే చర్యలు – జెసి ,ఆర్డిఓ, ఎమ్మార్వో



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్నటువంటి రేషన్ బియ్యం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందించాలని, రేషన్ బియ్యం పంపిణీ విషయాలలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు వస్తే తక్షణమే చర్యలు చేపట్టడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ గణేష్, ఆర్డిఓ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో మాధవ్ కృష్ణారెడ్డి మరియు ఏపీ సివిల్ సప్లయిస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు సూచించారు. శుక్రవారం పులివెందుల ఎంపీడీవో కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్నటువంటి రేషన్ బియ్యం సరఫరా సక్రమంగా జరిగేలా అధికారులు పూర్తిస్థాయిలో కృషి చేయాలని, రేషన్ డోర్ డెలివరీ చేసే ఎం డి యు వాహనదారులు రేషన్ పంపిణీ విషయాలలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు వస్తే తక్షణమే వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రతినెల రేషన్ పంపిణీ సక్రమంగా అందేలా అధికారులు, డీలర్లు దృష్టి పెట్టాలని, ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం అయినటువంటి పులివెందులలో రేషన్ పంపిణీ విషయాలపై ఎటువంటి ఫిర్యాదులు రాకుండా రేషన్ పంపిణీ చేయాలని ఎండియులకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, ఎండియూలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మెరుగైన వైద్య సేవలు అందించండి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వేంపల్లె జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో నూతన ఆర్ఎక్స్ గో క్లీనికల్ ఫార్మసి సర్వీస్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బి.షరీఫ్ తో ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు నాణ్యమైన ఔషధాలు విక్రయించాలని, అలాగే సేవాభావం కలిగి ఉండాలని సూచించారు. ప్రజల నుంచి మంచి ఆదరణ, పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్, ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్, ఎంపిటిసి హబిబుల్లా, గుర్రప్ప, రమీజా తదితరులు పాల్గొన్నారు.



క్లీనికల్ ఫార్మసిని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి

# చంద్రబాబుతోనే ఉజ్వల భవిష్యత్తు

– టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** నవ్యాంధ్రరూపకర్త, మాజీ సిఎం, టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని టిడిపి వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కుమ్మరాంపల్లి మరియు మారుతి నగర్ లో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్, రెడ్డయ్య, బాల నర్సింహులుతో కలిసి ఆయన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజల్లోకి వైకాపా ప్రభుత్వ పాలన తీరు టిడిపి మేనిఫెస్టోను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్యాయాలు, అక్రమాలు, విధ్వంసాలు, ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు ఎక్కువయ్యా యన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజా సమస్యలు, పాలనను పక్కన పెట్టిందని, అన్యాయాలను ఎదురి ంచే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నార న్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎన్నో ఫ్యాక్టరీలు వచ్చాయని, దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ప్రస్తుతం యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, తిరిగి రాష్ట్రం ప్రగతి దిశగా అడుగులు వేస్తోందన్నారు. చంద్ర బాబుతోనే రాష్ట్రప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, చంటి, రామాంజనేయులు,రమణ,పెద్దింటి లక్ష్మణ్, చెంర్రాయుడు, పోతిరెడ్డిశివ,బాబా,భాను,కిరణ్, కృష్ణ, ఈశ్వరయ్య, రామగంగిరెడ్డి,ఆర్వీరమేష్,మడక శ్రీను, శ్రీరామరెడ్డి, వీరభద్ర, గండి దైవస్థానం మాజీ ఛైర్మన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కలసపాడు మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

టిడిపి ఇన్చార్జి బొజ్జ రోషన్న

**కలసపాడు మేజర్ న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాలలో కలసపాడు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్న తెలిపారు. శనివారం మండలంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమాన్ని బద్వేల్ తెలుగుదేశం పార్టీ విజయమ్మ ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చింతల పల్లె రంతు పర్యవేక్షణలో కలసపాడు మండల అధ్యక్షుడు, వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చెముదురి నాగేంద్ర రావు స్వగృహమునందు తెలుగు దేశం పార్టీ బూతు కన్వీనర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ప్రస్తుతం వైసీపీ చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే మళ్ళీ అధికారంలోకి టిడిపి రావాలని వారు అన్నారు. ప్రజల మీద వేస్తున్న అనేక పన్నుల భారాన్ని తొలగించాలంటే తిరిగి చంద్రబాబు నాయకత్వం రావాలని, అందుకు బూతు కన్వీనర్ల నుండి మండల స్థాయి నాయకుల వరకు కలిసికట్టుగా కష్టపడాలని ఆయన తెలిపారు. అలాగే గ్రామాలలో పంచాయతీ స్థాయిలో ఓటర్ లిస్టులలో పేర్లు ఉన్నాయా లేవా సరిచూసు కోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగే విధంగా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన ఆరు అద్భుత సంక్షేమ పథకాలను ప్రజలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, తెలుగు దేశం పార్టీ ఉప మండల అధ్యక్షుడు, పట్టాభి రెడ్డి, తంబళ్లపల్లె నారాయణరెడ్డి, చెన్నారెడ్డి పల్లె, లక్ష్మిరెడ్డి,శేఖర్,సూరారామ సుబ్బారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి,దేవరాజ్,రామాపురం రసూల్, శివారెడ్డి, కలసపాడుసలీం,సయ్యద్, రవి, ప్రసన్న, లింగారెడ్డి పల్లె నుండి, రామ్మోహన్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, బాబు, బాలుడు, భద్రయ్య, సుధాకర్, గంగాయి పల్లె నుండి ఓబులేష్, తెల్లపాడు, ఈశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు

# దిశ చట్టంపై వ్యాసరచన పోటీలు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించినట్లు చెన్నూరు శాఖ గ్రంథాల అధికారి కె.హరికృష్ణ తెలిపారు.మండల కేంద్రమైన చెన్నూరులో 56వ గ్రంథం వారోత్సవాల్లో భాగంగా శనివారం వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు తెలిపారు.స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దిశ చట్టంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ పోటీల్లో దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొనట్లు తెలిపారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రత్నాదేవి,టీచర్ బి.వీరశేఖర్ లు పరిశీలించారు.



# విద్యార్థిని విద్యార్థులకు దిశా చట్టంపై అవగాహన

**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు మండల పరిధిలోని వల్లూరు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్‌లో గ్రంథాలయవారోత్సవాలసందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు దిశా చట్టంపై ఎలక్ట్రిషన్ కాంపిటీషన్‌పెట్టడంజరిగిందనివల్లూరు శాఖ గ్రంథాలయఅధికారిని,జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ఉపాధ్యాయులైన సురేష్ బాబు, నిర్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు,

# యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

– బద్వేల్ అర్బన్ సిఐ యుగంధర్




**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్:** మాధక ద్రవ్యాల మత్తులో పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బద్వేల్ అర్బన్ సీఐ యుగంధర్ పేర్కొన్నారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రచురించిన డ్రగ్స్ మాదక ద్రవ్యాలపై అవగాహన పోస్టర్ ను శనివారం బద్వేల్ అర్బన్ సిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మాదకద్రవ్యాలను నిరోధించడానికి ప్రత్యేక కేంద్రకరణతో పోలీసు యంత్రాంగం పనిచేస్తుందన్నారు మాదకద్రవ్యాల మత్తులో చెడు వ్యాసాలకు బానిసలుగా మారుతున్న యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు డివైఎఫ్ఐ యువజన సంఘం అవగాహన సదస్సుల కార్యక్రమాలను నిర్వహించడంమంచి పరిణామం అన్నారు పోలీస్ డిపార్ట్మెంట్ కూడా ఇటువంటి కార్యక్రమాలకు సహకరిస్తుందని చెప్పారు మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నా బాధ్యత గల పౌరుడిగా తమ దృష్టికి తెస్తే వాటిని హరి కడతామని వారు చెప్పారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో చాప కింద నీరు లాగా డ్రగ్స్ మాదక ద్రవ్యాలు మద్యాన్ని యువత నిత్యం చేస్తున్నారని వారు చెప్పారు వీరిలో అత్యధిక మంది యువత విద్యార్థులు ఉండటం ఆందోళనకరమైన విషయ మని వారు తెలిపారు ఇటువంటి విషయాలపై విద్యార్థుల యువత తల్లిదండ్రులు పోలీస్ డిపార్ట్మెంట్ వారు లోతుగా పరిశీలన చేయాలని కోరారు గ్రామీణ ప్రాంతాలలో గంజాయి వంటి వాటికి కూడా యువత బానిసలు అవుతున్నారని వారన్నారు విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు పాల్పడుతూ వారు భవిష్యత్తుపాడుచేసుకుంటున్నారని వారు తెలియజేశారుఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షకార్యదర్శులుఎస్.కె మస్తాన్ షరీఫ్,గంగనపల్లినాగార్జున,ఉపాధ్యక్షులు ఆంజనేయులు, డివైఎఫ్ఐనాయకులునరసింహ, కిరణ్, పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కేవలం చంద్రబాబుతోనే సాధ్యం

సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కేవలం నారా చంద్రబాబునాయుడు తో సాధ్యమని ఆమె స్థానిక ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోను బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంద్వారాప్రజల్లోకితీసుకువెళ్లివాటినివివరించివాళ్ల ఇళ్లల్లో లబ్ధిదారులను గుర్తించి రేపు టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలను మీకుఅందజేస్తాముఅనివాళ్లకు భరోసా కల్పించి హామీ పత్రాన్ని అందజేశారు.



పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న జేసిఎస్ మండల కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు

# మళ్ళీ సిఎంగా జగనే రావాలి

– జేసిఎస్ మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు

– ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు.. పాదయాత్రకు సంఘీభావం

**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ సిఎంగా రావాలని వేంపల్లె మండల జగనన్న సచివాలయాల కన్వీనర్ (జేసిఎస్)ఆర్. శ్రీనివా సులు అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు బసవరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రకు ఆయన సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా 175 స్థానాలకు 175 స్థానాలు గెలుపొం దాలన్నారు. అలాగే ఈ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా.. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను సిఎం జగన్ అందిస్తున్నారని, పారదర్శకంగా, వివక్షకు తావిలేకుండా, ఎలాంటి అవినీతి జరగకుండా సచివాలయ వ్యవస్థతో సిఎం పాలన అంది స్తున్నట్లు వివరించారు. ఇవాళ ప్రతి ఇంట్లో సంక్షేమం, అభివృద్ధి కనిపిస్తోందని..ప్రతి ఇంటికీ మేలు జరిగిందని 175 స్థానాలను వైకాపా కైవసం చేసుకొంటుందనీ ఆయన ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ఈ సంఘీభావంలోమార్కెట్ యార్డు డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, సచివాలయకన్వీనర్‌నాగేష్, వార్డు సభ్యుడు సునిల్, నాయకులు భూషణం, మహీర్, ముక్తీయార్, సుమోస్టాండ్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రామనపల్లి గ్రామంలోని హరిజనవాడలో భూమన సుబ్బారాయుడు శనివారంవారం మృతి చెందడంతోఈ విషయాన్ని తెలుసుకున్న అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు గురయ్య గ్రామస్తులు సమక్షంలో అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో భూమాన సుబ్బారాయుడు అంత్యక్రియలు జరుపుటకు సంఘం తరపున రూ. 2, రూపాయలు ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు గురయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సేవ ఆధ్వర్యంలో దళితులు ఎవరైనా రామనపల్లి హరిజనవాడలో మరణిస్తే వారి కుటుంబానికి అండగా సంఘం తరపున తమవంతు సహాయంగా దహన సంస్కారాలనిమిత్తం2 వేల రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం సెక్రటరీ పి.పెంచలయ్య కోశాధికారి వై,బ్రహ్మయ్య, రామనపల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జగన్ తాటాకు చప్పళ్లకు బిటెక్ రవి భయపడరు

– టిడిపి ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

**వేంపల్లె మేజర్ న్యూస్:** నిరంకుశ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాటాకు చప్పళ్లకు టిడిపి మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)భయపడరని ఆ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి కార్యకర్తలతో కలిసి బిటెక్ రవి అక్రమ అరెస్టుకు ప్లే కార్డులతో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా బిటెక్‌రవినిపోలీసులుఅరెస్టు చేయడందారుణమన్నారు.టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన బాదుడే బాదుడు, ఇదేం కర్మ మన రాష్ట్రానికి, బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నుంచి మంచి స్పందన వచ్చిందని, వైకాపా పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైందని, అడుగడుగునా ప్రజలు బిటెక్ రవికి మంగళ హారతులుపట్టారన్నారు.దీంతో వైకాపా ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందన్నారు. బిటెక్ రవికి ప్రజల్లో నుంచి వస్తున్న ఆదరణను ఓర్వలేక వైకాపా ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు చర్యకు పాల్పడినట్లు ఆరోపించారు. వైకాపా ఎన్ని కుట్రలు చేసినా.. ప్రజలు టిడిపి వైపు ఉన్నారని, రానున్నది టిడిపి ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులురామచంద్ర, దేవేంద్ర, హరికృష్ణ, కృష్ణ నాయక్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని

# సమగ్ర వార్షిక ప్రణాళికను సిద్ధం చేయండి

జిల్లా విద్యాశాఖధికారి రాఘవ రెడ్డి,జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర ప్రభాకర్ రెడ్డి



**కడప మేజర్‌న్యూస్ :** పిల్లల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధికి ఉపకరించే చక్కని వార్షిక ప్రణాళికలను తయారు చేయాలని జిల్లా విద్యాశాఖధికారి ఎద్దుల రాఘవ రెడ్డి , సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప నగరంలో స్కౌట్ హాలులో వార్షిక బడ్జెట్ ప్రణాళిక 2024-2025 తయారీ పై జిల్లా స్థాయి సమావేశం మండల విద్యాశాఖ అధికారులకు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, సి ఆర్ పి లకు జిల్లా ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీ నరసింహ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ రానున్న సంవత్సరానికి పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థుల ప్రగతికి అవసరమైన వార్షిక ప్రణాళికలను జాగ్రత్తగా తయారు చేయాలని సూచించారు. పిల్లలకు అతి ముఖ్యమైన వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ విద్య హక్కు చట్టానికి అనుగుణంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు చేరువగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు దిశగా ప్రణాళికలు ఉండాలన్నారు. బడి బయట పిల్లలను, దివ్యాంగ విద్యార్థులను, వివిధ రకాల సామాజిక వర్గాలకు చెందిన పిల్లలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన ప్రణాళికల కోసం పాఠశాల అభివృద్ధి కమిటీలతో చర్చించి వార్షిక బడ్జెట్ ప్రణాళికలను తయారు చేయాల్సిందిగా సూచించారు. మొక్కుబడిగా కాకుండా దీర్ఘ దృష్టితో ఆలోచించి తయారు చేసే ప్రణాళికలు మెరుగైన జీవనానికి భరోసానిస్తాయన్నారు. ప్లానింగ్ కోఆర్డినేటర్ లక్ష్మి నరసింహ రాజు మాట్లాడుతూ ప్రణాళికను కచ్చితమైన సమాచారం తో రూపొందించాల న్నారు. ప్రణాళిక రూపకల్పనలో పాఠశాల, గ్రామ స్థాయి, మండల స్థాయిలో విద్యాశాఖ అనుబంధ శాఖల అధికారులను, సిబ్బందిని సంప్రదించి సహకారం తీసుకోవాలన్నారు. 20 వ తేదీన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, 22,23 తేదీల్లో హాబిటేషన్ స్థాయిలో గ్రామ సభలు ఏర్పాటు చేసుకొని ప్రణాళిక లను ఆమోదింప చేసుకోవాలన్నారు. 24వ తేదీన మండల విద్యాప్రణాళిక తయారు చేసి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం కు పంపాలాన్నారు. ప్రణాళికను తయారు చేసుకోడానికి 2022-23 యు డైస్ డేటా ను ఉపయోగించాలని సూచించారు. ఏ ఎస్ ఓ ఇలియాస్ ఖాన్ మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి వచ్చే సమాచారం పక్కాగా ఉంటేనే జిల్లా స్థాయి ప్రణాళిక తయారు అవుతుందన్నారు. పాఠశాల స్థాయిలో వివరాలు కచ్చితమైనవి నమోదు చేయాలన్నారు. గణంకాలను బట్టి వాస్తవ ప్రణాళిక తయారు అవుతుందన్నారు. పాఠశాల విద్యా ప్రణాళికను ఐ ఇ కోఆర్డినేటర్ కేశవ రెడ్డి, హాబిటేషన్ ప్రణాళికను ఏ ఎల్ ఎస్ కో ఆర్డినేటర్ విశ్వనాథ రెడ్డి, క్లస్టర్ స్కూల్ ప్రణాళికను ఏ ఎస్ ఓ ఇలియాస్ ఖాన్, మండల విద్యా ప్రణాళికను సి ఎం ఓ దశరథరామి రెడ్డి లు వివరించారు. అసిస్టెంట్ లేబర్ కమీషనర్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ బాల కార్మికులను గుర్తించే విధానం వివరించారు. ప్రతి ఏడాది సర్వే నిర్వాహిస్తామన్నారు. ఓ ఎస్ స్సి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. సిడిపిఓ సునంద మాట్లాడుతూ అంగన్వాడీ సహకారం అందిస్తామన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు ధన లక్ష్మి,అసిస్టెంట్ ఐఇ కో ఆర్డినేటర్ రమణమూర్తి,రామాంజులురెడ్డి, డిఇఓ కార్యాలయం ఏపిఓ జాలాపతి తదితరులు పాల్గొన్నారు.



## కూలీలు వలస వెళ్లకుండా పనులు కల్పించండి



**కె.వి పల్లి మేజర్ న్యూస్** : కె.వి పల్లి మండలంలో ప్రస్తుతం కరువు మండలంగా ప్రకటించినందున ప్రస్తుతం రైతులు కూలీలు బయట ప్రాంతాలకు వలస వెళ్తున్నారని వారికి సరైన సమయంలో ఉపాధి హామీ ద్వారా పనులు కల్పిస్తే వలసలను అరికట్టువచ్చినని శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి గజ్జల శృతి వలస కూలీలు గురించి ప్రస్తావించారు ఇప్పటికే మండలంలో పలు గ్రామాలలో మంచినీటి సమస్య ఎదురవుతుందని స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో మంచినీటి సమస్య లను గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి మంచినీటి ఎద్దడి లేకుండా బోర్లు మరమ్మత్తులు చేసి మంచినీటి సమస్యలనుపరిష్కరించుకుందామని అన్నారు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రగతి నివేదికలతో సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని కోరారు మండలంలో విద్యుత్ కోత అధికంగా ఉందని పలువురు ప్రజా ప్రతినిధులు తెలియజేశారు మండలంలో ఇప్పటివరకు జగనన్న ఇల్లు పూర్తి చేశారని ఇంకా నిర్మాణాలు పూర్తి చేయాల్సింది అని హౌసింగ్ ఏ ఈ హరిబాబు తెలిపారు వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి పీలేరు ఏఎంసి చైర్మన్ చంద్రగిరి ఎల్లయ్య ఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# గ్రంథాలయాల ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన

– శాఖ గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు చాటడం కోసం వ్యాసరచన, వక్తృత్వ డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందని స్థానిక శాఖ గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నైనారు మధుబాల ఆదేశాల మేరకు 56వ గ్రంథా లయ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన శనివారం స్థానిక నెహ్రు మున్సిపల్ హై స్కూల్ నందు ఉపాధ్యాయురాలు సులోచన, రిటైర్డ్ హెడ్ మాస్టర్ వి.యం.నాగరాజ మరియు గ్రంథాలయ అధికారి అధ్వర్యంలో 8,9వ 10వ తరగతి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వ హించారు. ఈ పోటి నందు గ్రంథాలయాల గురించి విద్యార్థుకు చక్కగా తమ ప్రతిభను కనబర్చడం జరిగింది. అలాగే వ్యాసరచన పోటీలలో జ్ఞానోదయ హైస్కూల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాపూజీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. డ్రాయింగ్ పోటీలో దీక్ష స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగి ంది. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు వారో త్సవాల ముగింపు రోజు 20వ తేదీన బహుమ తులను ప్రదానం చేయడం జరుగుతుందని గ్రం థాలయ అధికారిణి వసంత కుమారి తెలియ జేశారు. ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభనుకన బర్చడానికి ఆసక్తిని ప్రదర్శించారన్నారు.

## ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ టీమ్ ఇండియా ఘన విజయం సాధించాలి

– 140 కోట్ల భారతీయుల ఆకాంక్ష

– బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు ఆంజనేయులు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాల కంటే అగ్రగామి దేశంగా విరాళాధిల్లుతుందటంలో ఎటువంటి అతిశక్తి లేదు మొన్న అందరికీ ఉచితంగా కోవిడ్ వాక్సిన్, నిన్న చంద్రయాన్ 3, రేపు వరల్డ్ కప్ కూడా సాధించాలని బిజెపి యస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు ఆశాభావం వ్యక్తం చేశారు. జమ్మలమడుగు పట్టణం యస్సీ కాలనీ గ్రౌండ్లో క్రికెట్ క్రీడాకారులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు పుష్కర కాలం తర్వాత సొంతగడ్డపైన వరల్డ్ కప్ క్రికెట్ లో భారత్ టీం ఆస్ట్రేలియా టీమ్ నీ ఓడించి ముచ్చటగా మూడో సారి వరల్డ్ కప్ గెలవాలని ఆశిస్తూ టీమ్ ఇండియాకీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓరుగంటి పెద్దులయ్య, చెవిటి నాగరాజు, కారపకుల రాజ శేఖర్, సుక్క భాస్కర్, భాస్కర్ సుధాకర్,విఘ్నేష్ యువ క్రికెటర్లు మంచాల నవీన్, అరవింద్,వినయ్,సూర్య, నందు తదితరులు పాల్గొన్నారు

# 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో పురాతన నాణెముల ప్రదర్శన

**కడప మేజర్‌న్యూస్ :** 56వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రిటైర్డ్ లైబ్రేరియన్ పురాతణ నాణెముల సేకర్త ఎస్ రంగనాథ్ సేకరించిన పురాతణ నాణెములు దేశ విదేశ కరెన్సీ మరియు నాణెములు ప్రదర్శన కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమమును వయోజన విద్య ఉప సంచాలకులు వెంకట సుబ్బారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు మాట్లాడుతూ పురాతణ నాణేముల సేకరణ ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని సేకర్త ఎస్ రంగనాథ్ రిటైర్మెంట్ తీసుకున్న తరువాత కూడా అవిశ్రాంతంగా నాణేముల సేకరణ లోనే నిమగ్నమయ్యారని అన్నారు, ఇది ఎంతో మంచి అలవాటు అని ప్రశంసించారు. అనంతరం స్థానిక కొండాయపల్లి ఎంపీపీ స్కూల్ విద్యార్థులను కు మంచి అలవాట్ల పై మోటివేషన్ చేశారు. అలాగే గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వయోజన విద్య ఉప సం చాలకులు పురాతణ నాణేముల సేకర్త ఎస్ రంగనాథ్ కు మేమెంటో ఇచ్చి దుశ్సాలవతో ఘనంగా సన్మానిం చారు, అనంతరం ప్రముఖ గ్రంథాలయ ఉద్యమ నాయకులపై ప్రసంగాలు అనే కార్యక్రమము నిర్వహించరు. ఈ కార్యక్రమంలో డా ఎం వి ఎన్ సుధారాణి, తెలుగు లెక్చరర్ డా చింతకుంట శివారెడ్డి, రిసెర్చ్ అసిస్టెంట్, సీపీ బ్రౌన్ లైబ్రరీ స్వతంత్ర బాబు, తెలుగు పండిట్ పాల్గొని ప్రసంగించారు. డా. చింతకుంట శివారెడ్డి, రిసెర్చ్ అసిస్టెంట్, సీపీ బ్రౌన్ లైబ్రరీ గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య గురించి మాట్లాడుతూ, ఇండియన్ లైబ్రరీ జర్నలిస్ట్ అనే పత్రికను స్థాపించి సంపాదకత్వం నిర్వహించారు అన్నారు. వీరి ఆద్వర్యంలో ఆంధ్ర దేశములోను, ఆంధ్రేతర తెలుగు ప్రాంతాలలోను, మొత్తం 21 గ్రంథాలయ మహాసభలు నిర్వహించారని పేర్కొన్నారు. ఆంధ్రా తిలక్‌గా పిలువబడిన గాడిచర్ల హరిసర్వోత్తమ రావు గురించి డా ఎం వి ఎన్ సుధారాణి, తెలుగు లెక్చరర్ మాట్లాడుతూ, గాడిచర్ల హరిసర్వోత్త మరావువందేమాతరం ఉద్యమంతో స్ఫూర్తిని పొంది గ్రంథాలయ ఉద్యమాన్ని స్వాతంత్ర్య ఉద్యమంతో కలిపి రాజకీయ చైతన్యాన్ని కలిగించారని అన్నారు, ఎందరో దేశ భక్తులకు స్వాతంత్ర్య సమర యోధులను గ్రంథాలయ ఉద్యమంతో మమేకం చేశారని పేర్కొన్నారు. కళా ప్రపూర్ణ బిరుదాంకితులు పాతూరి నాగభూషణం గురించి స్వతంత్ర బాబు, తెలుగు పండిట్ మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ లో గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రజల్లో వ్యాప్తి చేయడం, వయోజన అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ ను బలోపేతం చేయడం, లైబ్రరీ విద్యను ప్రోత్సహించడానికి గ్రంథాలయ పాఠశాలను స్థాపించడం, విజయవాడలోని సర్వోత్తమ గ్రంథాలయాన్ని స్థాపించడం మొదలైన కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి గ్రంథాలయాన్ని చేరువ చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది రాజ్ కుమార్, మనోహర్ రావు, జిల్లా కేంద్ర గ్రంథాలయం నుండి లైబ్రేరియన్స్ పవన్ కుమార్, బాబ్జి, సుబ్రహ్మణ్యం, టి సురేష్, నవాబ్ జాన్, జేమ్స్ , రామ్ ప్రతాప్, సుబ్బమ్మ, శేఖర్ రెడ్డి, రమణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## ప్రతిభ చాటుకున్న పాపిజెన్ని రామకృష్ణారెడ్డి



**కలసపాడు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రజలను, యువతను చైతన్య వంతులను చేసేందుకు ఆన్‌లైన్‌ద్వారానిర్వహించినప్రతిజ్ఞా కార్యక్రమంలో తెల్లపాడు గ్రామానికి చెందిన యువకుడు, వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పాల్గొని తన ప్రతిభను చాటుకున్నాడు. భారత దేశంలో బాధ్యత గల పౌరులను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్, మహిళాసాధికారత,రక్తదానం,అవయవదానం,సైబర్‌క్రైమ్,యంగ్ వారియర్స్, యోగ, పర్యావరణం వంటి వివిధ సామాజిక అంశాల మీద నిర్వహించిన కార్యక్రమంలో రామకృష్ణా రెడ్డి పాల్గొని 65 ప్రశంసా పత్రాలను సాధించాడు. సామాజిక బాధ్యత కలిగిన పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి ఈ ప్రతిభ సాధించడం పట్ల ఫౌండేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

## ఐదవరోజుకు చేరిన 56వ గ్రంథాలయ వారోత్సవాలు

- విద్యార్థులకు వ్యాసరచన,క్రీడాపోటీలు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాల గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నైనారు మధుబాల ఆదేశాల మేరకు కురబలకోట శాఖ గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థినీ, విద్యా ర్థులకు వ్యాసరచన,క్రీడాపోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి బి.చంద్ర శేఖర్ నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ఎంతో అద్భుతం జరుగుతున్నా యన్నారు. ముఖ్యంగా 6,7 తరగతుల విద్యా ర్థులకుగ్రంథాలయ ఆవశ్య కతపై, 8,9,10 తరగతుల విద్యార్థులకు దిశ చట్టం మహిళా సాధికారతపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చామన్నారు. అదేవిధంగా 6,7,8 తరగతుల విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్,8,9 తరగతుల విద్యార్థులకు జాతిపిత గాంధీజీ చిత్రపటంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహిం చినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబ రిచిన విద్యార్థు లకు గ్రంథాలయ వారోత్స వాల ముగింపు కార్యక్ర మంలో భాగంగా ఈనెల20వ తేదీన బహుమ తులను ప్రదానం చేయడం జరుగు తుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు టి.ఎస్. త్రివేణిఎం. నాగమణి, వి.వెంకట శివయ్య, ఉపాధ్యా యులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు






**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలు కొత్తహాసంగా ప్రారంభమయ్యాయి పశ్చిమ రాయలసీమ నియోజకవర్గపు ఉపాధ్యాయఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి గౌరవ అతిథిగా కార్యక్రమం ప్రారంభమైనది స్థానిక ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఎంపీపీ చంద్ర వైస్ ఎంపీపీ చెవ్వు శ్రీనివాసులరెడ్డి హాజరు కాకపోవడం పై తీవ్రస్థాయిలో మండల ప్రజలు చర్చించుకుంటున్నారు స్థానిక విద్యా కమిటీ సభ్యులకు కూడా సమాచారం లేకపోవడం కేవలం అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే పరిమితమా పాఠశాలలో జరిగే ఇలాంటి కార్యక్రమాలకు గౌరవ ఇవ్వాల్సిందే లేదా అనువారు విమర్శిం చడం జరిగింది ప్రజాస్వామ్యం దేశంలో ప్రజాప్ర తినిధులు వెన్నుముక లాంటి వారు చెప్పాల్సిన అవసరం లేదు ప్రజలచేత ఎన్నికైనప్రజాప్రతి నిధులు లేకుండా కార్యక్రమాలు చేయడం నిజంగా చాలా బాధాకరమని లోపం ఎక్కడ జరిగిందో తెలియదు కానీ క్రీడా పోటీల నిర్వాహకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి ఏమైనాప్పటికీ క్రీడా పోటీలు విజయవంతానికి ప్రతి ఒక్కరూ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

## ఎల్లమ్మ అమ్మవారి ప్రతిష్ట మహోత్సవంలో సాయినాథ్‌శర్మ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణంలోని సొసైటీ కాలనీలో ఎల్లమ్మ దేవత నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో శనివారం మధ్యాహ్నం సాయినాథ్ శర్మ పాల్గొని పూజలు నిర్వహించారు ఆలయ నిర్వహకులు రాజోలు వీరనారాయణరెడ్డి, నిఖిల్ రెడ్డి ఆహ్వానం మేరకు కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మఎల్లమ్మ దేవత ప్రతిష్టా ఉత్సవములో పాల్గొన్నారు, ఆలయానికి విచ్చేసిన సాయినాథ శర్మకు ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. కమలాపురం పట్టణంలో గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి విగ్రహాన్నిపునఃప్రతిష్ట చేసి రాజోలి వీరనారాయణ రెడ్డి దంపతులును మంచి పనిచేశారన్నారు,భారీస్థాయిలోఖర్చుపెట్టిమూడురోజులపాటు ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించడం చాలా శుభ పరిణామమన్నారు. ఎల్లమ్మ దేవత ఆలయాన్ని దినాభివృద్ధి చెందే కృషి చేయాలన్నారు. సాయినాథ్ శర్మ వెంట భారీస్థాయిలోఆయనఅనుచరులు ఎల్లమ్మ దేవత పూజా సేవలో పాల్గొన్నారు..

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

## బస్సు యాత్ర విజయవంతం చేయండి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు లోని వై.యస్.ఆర్.సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రఘురాం రెడ్డి మాట్లాడుతూఈనెల 20వ తేదీ అనగా సోమవారం మైదుకూరులో జరిగే సాధికార బస్సు యాత్ర ను జయప్రదం చేయాలని కోరిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి కోరారు ఏపీ ని 3 జోన్ లుగా విభజించి ఈ సాధికార బస్సు యాత్ర జరుగుతుందని తెలిపిన ఎమ్మెల్యే1 వ జోన్ గా శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, వెస్ట్ గోదావరి2 రెండవ జోన్ గా కృష్ణ, గుంటూరు, ఈస్ట్ గోదావరి.3 వ జోన్ గా కడప, అనంతపూర్, కర్నూల్, చిత్తూర్ అని తెలిపిన ఎమ్మెల్యేసోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మైదుకూరులో సాధికార బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలోని బీసీ నాయకులు మైనారిటీ నాయకుల ందరూ పాల్గొంటారని తెలిపిన ఎమ్మెల్యే.గత టిడిపి ప్రభుత్వానికి ప్రస్తుత వైసిపి ప్రభుత్వానికి గల తేడాను ప్రజలకు అర్థమయ్యేలా నేతలు వివరిస్తారన్నటిడిపి పాలనలో కనీసం ఒక్క మైనారిటీ ,ఎస్టీ నాయకుల కైనా చంద్రబాబు నాయుడు మంత్రి పదవులు ఇచ్చాడా అని ప్రశ్నించారుటిడిపి ప్రభుత్వంలో మైనారిటీ శాఖ మంత్రి పదవి కూడా మైనారిటీ నాయకుడికి ఇవ్వని వ్యక్తి చంద్రబాబు నాయుడు సోమవారం జరిగే సాధికార బస్సు యాత్రకు నియోజకవర్గము నుండి భారీగా వైసిపి కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఇప్పుడ్ను ఇవ్వడం జరిగిందిఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు ,జడ్పీ చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి ,మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, జిల్లా వర్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి పాల్గొన్నారు.



## ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలని ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి కోర్టు సమీపంలో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ నియంత్రణలు పాటించాలని ఆటో డ్రైవర్లు అధిక లోడు వేసుకొనిసెల్‌ఫోన్‌తోమాట్లాడుతూఆటోనడుపుతూ ఉంటారని ఇలా చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్‌లో మాట్లాడకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఉరేసుకొని ఆత్మహత్య



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** ౧ అప్పుల బాధ తాళలేక ఓ చేనేత కార్మికుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం చెందాడు. మదనపల్లిలో కలకలం రేపిన ఈ విషాదకర సంఘటన మదనపల్లిలో శనివారం జరిగింది. రెండవ పట్టణ ఏ ఎస్ఐ రమణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి మండలం, కొటాల పంచాయతీ, మందలవారిపల్లికి చెందిన మల్లయ్య కొడుకు అంజనప్ప (34) మదనపల్లి లోని నీరుగట్టువారిపల్లి, చౌడేశ్వరినగర్ ఫోర్త్ క్రాస్లో ఉంటూ కూలి మగ్గాలు నేస్తున్నాడు. ఈ క్రమంలో చేసిన సుమారు మూడు లక్షల అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర మనస్థాపం చెంది జీవితంపై విరక్తి చెందాడు. ఉదయం కూలి మగ్గాలు నేసి ఇంటికి వచ్చిన అంజనప్ప తన భార్య రవణమ్మ కొడుకులను స్కూల్లో వదలడానికి వెళ్లడంతో మగ్గాల ఇంటి మోల్డింగ్ కమ్మికి ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహానికి పంచినామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రేషన్ పంపిణీ వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటో ముద్రించాలి

### – తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ,బీజేవైఎం నాయకుల నిరసన



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా యువమోర్చా కార్యదర్శి నారంశెట్టి గిరీష్ రాయల్ ఆధ్వర్యంలో మదనపల్లె తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి,అనంతరం మెమొరాండం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రేషన్ వాహనాలపై భారత ప్రధాన నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలన్నారు. ఏపీలో రేషన్ ద్వారా ఇచ్చే ఆహార ధాన్యాలకు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ. ఆరువేల కోట్లు వెచ్చిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.5 కోట్ల రేషన్ కార్డులలో 60 శాతం పైగా అంటే 89 లక్షల కార్డులకు నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ 2013 రేషన్ ద్వారా ఆహార ధాన్యాలు పూర్తిగా అందుతున్నాయన్నారు. భారత రాజ్యాంగ ఉమ్మడి జాబితా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాగ్యస్వాములు సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ అందిస్తున్న ప్రతి వాహనంపై నరేంద్ర మోడీ ఫోటో పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,కానీ ఏ ఒక్క వాహనంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ప్రతి వాహనంపైన ప్రధాని ఫోటో పెట్టాలని,అదేవిధంగా ఈ ఏడాది డిసెంబర్ రెండవ తేదీలోపు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ యువ మోర్చా తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒకవేళ సంబంధిత అధికారులు ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో రేషన్ వాహనాలపై ఏర్పాటు చేయకపోతే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ నాయకత్వంలో ప్రతి రేషన్ వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటోలు తామే ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,జిల్లా కార్యదర్శి బాలసుబ్రమణ్యం యాదవ్,మదనపల్లె నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,సీనియర్ నాయకులు,మాజీ పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్,కృష్ణయ్య వర్మ,పూల నాగరాజు,డాక్టర్ అజంతుల్లా ఖాన్,ప్రేమ్ చంద్, యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోనిఎర్రగుంట్ల రైల్వే పట్టాల పై చనిపోయిన మోతాది శ్రీనివాసులు(47) అనే వ్యక్తిని ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ మర్చురి నందు ఉంచగ వారి బందువులు అంత్యక్రియలు చేయడానికి ఎవరు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావు ని సంప్ర దించగా వారు వెంటనే స్పందించి శనివారం సాయంత్రం 05:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించినఫౌండేషన్‌చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,సి ఇ ఒ మల్లికార్జున,(కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు) కే.సుమన్ బాబు, డి.శ్రీరామ్,సుబహన్, భాష, మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచినఎవరైనాదాతలుఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము..91 82972 53484,91 9550132961,

## బండ్లపైలో సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ :** నిమ్మనపల్లి మండలంలో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై రామకృష్ణ కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. నిమ్మనపల్లి మండలంలోని బండ్లపై గ్రామంలో శనివారం ఉదయం నాటు సారా అమ్ముతున్న గుర్రప్ప కొడుకు మోహన్ కుమార్ (23) ను అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుంచి సుమారు 10 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించా మన్నారు. విచారణ అనంతరం అతనిపై నిషేధిత నాటు సార అక్రమ విక్రయాలపై కేసు నమోదు చేసి అరెస్టుచేశామని ఎస్ఐ తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టివేత..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కమలాపురంఎస్సైహృషికేశవరెడ్డిఅన్నారు,కమలాపురంపెన్నానది నుంచి శనివారంఇసుకఅక్రమరవాణాచేస్తున్నట్రాక్టర్లనుతనసిబ్బందితో కలిసి పట్టుకున్నారు, వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించామని అన్నారు..



## ఆత్మహత్యలు వద్దు బ్రతికిసాధిద్దాం.. బాగా చదవండి ఉన్నతలక్ష్యాలను చేరండి

### క్షనీకావేశంలో ఎలాంటి అఘాయిత్యలకు పాల్పడవద్దు – పిఎస్‌యు పోస్టర్ ఆవిష్కరణ లో చిన్నయ్య




**కడప మేజర్ న్యూస్ :** చదువుల ఒత్తిడి కారణంగా తొందరపాటు నిర్ణయాలతో క్షనీకావేశంతో ఇలాంటి అఘాయిత్యలకు విద్యార్థులు పాల్పదద్దని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పీఎస్ యూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆత్మహత్యలు వద్దు బతుకుదాం అనే పోస్టర్ను ప్రభుత్వ ఐ టి ఐ కళాశాల ఎ ఇ చిన్నయ్య చేతులమీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం అయినా మాట్లాడుతూ దేశంలో ఏదో ఒక ప్రాంతంలో ప్రతిరోజు ఎంతో మంది విద్యార్థులు, యువకులు, రైతులు తొందం పాటు నిర్ణయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి సంఘటనల వల్ల వారి కుటుంబ సభ్యులు, చిన్న పిల్లలు అనాథలుగా మారుతున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ముందుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో చర్చించి సమస్య పరిస్కారం కోసం మంచి మార్గం వెతకాలనీ తెలిపారు. ఆత్మహత్యలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అనేక సదస్సులు నిర్వహించి విద్యార్థులు, యువతలో చైతన్యం నింపేందుకు పీఎస్‌యూ విద్యార్థి సంఘం వారు ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి సి పి నాగేంద్ర మాట్లాడుతూ విద్యా సంవ త్సరం ప్రారంభమై ఐదు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల విద్యార్థులు తమ విద్యా సంస్థల్లో ఒత్తిళ్లతో ఆత్మహత్యలకు యత్నిస్తున్నాం న్నారు. ఆత్మహత్యలు అరికట్టాలంటే ప్రతి విద్యా సంస్థలో సైకాలజిస్ట్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. 'ఆత్మహత్యలు వద్దు బతుకుదాం' అనే అంశంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పీఎస్‌యూ ఆధ్వర్యంలో సదస్సులు, సదస్సులు నిర్వహించి యువత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ పోస్టర్ ను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యు నాయకులు ప్రకాష్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లీటర్ల సారా స్వాధీనం మహిళా అరెస్ట్

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలోని కలకడ మండలం ఏనుగొండ పాలెం పరిసర ప్రాంతాలలో శనివారం దాడులు నిర్వహిస్తూ ఉండగా సుమారు 600 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ ఇ బి సీఐ గురు ప్రసాద్ శనివారం తెలిపారు అందిన సమాచారం మేరకు అదే తండాలో నాలుగు లీటర్ల సారా కలిగిన నీలావతి అనే మహిళను అరెస్టు చేసి సారాను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు ఈ దాడులలో ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది యోగానంద , సుధాకర, బాలకృష్ణ, గంగా మహేశ్వరి పాల్గొన్నారు.



## రాజంపేట ఎంపీ సెగ్మెంట్లో వైసీపీకు అనుకూల పవనాలు ఉన్నాయి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్లో 2024 ఏప్రిల్ లో జరిగే ఎంపీ ఎమ్మెల్యేల ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముచ్చటగా మూడోసరి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ని ఓటర్లు పట్టంకట్టనున్నారు. 11.4.2019లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీ ఎమ్మెల్యేల ఎన్నికలు జరిగాయి 23 రోజుల నిరీక్షణ తర్వాత 24. 5. 2019 న ఓట్లు లెక్కింపు జరిగింది ఈ సెగ్మెంట్లో రాజంపేట కోడూరు రాయచోటి తంబళ్లపల్లి పీలేరు మదనపల్లి పుంగనూరు నియోజకవర్గాలు ఉన్నాయి రాజంపేట నుండి వైసీపీకి జరిగిన మేడ వెంకట మల్లికార్జున రెడ్డి 35 275 ఓట్ల మెజారిటీతో గెలిచారు ఇతనిపై పోటీ చేసిన టిడిపి అభ్యర్థి బత్యాల చెంగల్ రాయుడు ఓట మిపాలు అయ్యారు. కోడూరులో కొరముట్ల శ్రీనివాసులు (ఎస్సీ) 34 5 1 0 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు టిడిపి అభ్యర్థి హరిప్రసాద్ ఓటమి పొందారు రాయచోటి నుండి గడికోట శ్రీకాంత్ రెడ్డి 32 479 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. టిడిపి అభ్యర్థి రమేష్ కుమార్ రెడ్డి ఓటమి పొందారు తంబళ్లపల్లి నుండి పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి 48938 ఓట్ల మెజారిటీతో గెలిచారు. టిడిపి అభ్యర్థి జి శంకర్ ఓటమి పొందారు. పీలేరు నియోజకవర్గం నుండి చింతల రామచంద్రారెడ్డి 7637 ఓట్ల మెజారిటీతో గెలిచారు టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఓటమి పొందారు. మదనపల్లి నుండి నవాజ్ భాష 29353 ఓట్ల మెజారిటీతో గెలిచారు టిడిపి అభ్యర్థి దొమ్మలపాటి రమేష్ ఓటమిపాలు అయ్యారు. పుంగునూరు నుండి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి 42710 ఓట్ల మెజారిటీతో గెలుపొం దారు. టిడిపి అభ్యర్థి అనీషా రెడ్డి ఓటమి పొందారు. కాగా రాజంపేట ఎంపీ స్థానం నుండి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి 26 2879 ఓట్ల మెజారిటీతో గెలిచారు టిడిపి అభ్యర్థి డికే సత్య ప్రభ ఓటమి పొందారు. ఏడు నియోజకవర్గాలలో మొత్తం 23 0 9 0 2 ఓట్ల ఆధిక్యత సాధించారు అయితే ఎంపీ మిథున్ రెడ్డి కు 26 28 79 ఓట్లు ఆధిక్యత రావడంతో 31 9 77 మంది ఓటర్లు ఇతర పార్టీలకు ఓటు వేయకుండా క్రాస్ ఓటు మిథున్ రెడ్డికి వేయడం కోసమెరుపు మరియు వచ్చే ఎన్నికలకు శుభ సూచికం.

## సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు సిడిపిఓ సూపర్వైజర్‌కి సిఐటియు నాయకురాలు వినతి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల ప్రాజెక్టు పరిధిలో ఉన్న అన్ని మండలాలోని అన్ని సెక్టార్లు పులివెందుల -1,2,3సెక్టైర్లు,సింహాద్రిపురం మండలంలో సెక్టార్లు,తొండూరు మండలం,లింగాల మండలం సెక్టార్లు.సోమవారం ఒకరు సెంటర్ నడిపి,మధ్యాహ్నం నుండి వారి సమస్యలు పరిష్కారానికై ప్రాజెక్టు ఆఫీసు ముందు నిర్వహించే ధర్నాకు అనుమతి ఇవ్వాలని పులివెందుల సిడిపిఓ కార్యాలయం సూపర్వైజర్ నాగేశ్వరికి సిఐటియు అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సిడిపిఓ కార్యాలయం నందు శనివారం వినతి ఇవ్వడం జరిగినది.అనంతరం వారు మాట్లాడుతూ ఎలక్షన్ కంటే ముందు ఇచ్చిన హామిని అంగన్వాడీలకు తెలంగాణ.కన్నా అదనంగా వేతనాలు పెంచాలి.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాజలకు తాట్యూటీని మన రాష్ట్రంలో అమలు చేయాలి.రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్ల న్నింటిని మెయిన్ సెంటర్లుగా మార్చాలి. అంత వరకు మెయిన్ టీచర్లకు ఇచ్చేంత వేతనం ఇవ్వాలి. మినీవర్కర్లకుప్రమోషన్లుఇవ్వాలి.వై ఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి.లబ్ది దారులకు నాణ్యమైనసరుకులుఇవ్వాలి.ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి. మూడు యాప్ లను రద్దు చేసి ఒకే యాప్ ద్వారావిధులునిర్వహించే విధంగా అమలు చేయా లని వరకు కోరారు. ఈ కార్యక్రమంలో పులి వెందు లసిఐటియుఅంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షు రాలు పద్మావతి,ప్రధాన కార్యదర్శి సలీమా,మండల నాయ కురాలుపద్మ,స్వప్న,కళ,స్రవంతి, సుబ్బలక్ష్మి, మమత, శ్రీలక్ష్మి,యంగమ్మ,భాగ్య,ప్రశాంతి పాల్గొన్నారు.

## గంటా నరహరి ఆధ్వర్యంలో మేకవారి పల్లి అరుంధతి వాడలో చీరల పంపిణీ



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండల పరిధిలోని మేకవారి పల్లి అరుంధతి వాడలో టిడిపి నేత గంటా నరహరి ఆధ్వర్యంలో శనివారం చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నేతృత్వంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేకవారి పల్లి గ్రామస్తులు రమణ తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి ప్రచారంలో దూకుడు పెంచిన నల్లారి

ఇంటింటి బాట... చంద్రబాబు మాట - టీడీపీ-జనసేన కలయికతో ఉవ్వెత్తున ఎగసిన ఉమ్మడి ప్రచారం



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్యజిల్లా పీలేరు తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం ఆలస్యం ఆరు గ్యారంటీలు అమలు చేసి పేదలు, బడుగు బల హీనవర్గాలు, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగు నింపడమే తెలుగు దేశంపార్టీ లక్ష్యమనితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు, జనం మెచ్చిన నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ శనివారం కరపత్రాలు అందజేస్తూ పీలేరు పట్టణ ప్రచారంలో దూకుడు పెంచారు."తల్లికి వందనం" పేరుతో ఓ కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువు తుంటే అంతమందికి ఒక్కొక్కరికి సంవత్సరానికి 15 వేలు చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. "దీపం పథకం"కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలండర్ లు అంది స్తామని, అదేవిధంగా"ఆడబిడ్డ నిధి"పథకం కింద18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వేల రూపాయలు అంది స్తున్నట్లు తెలిపారు. యువగళం నిధి"పథకం కింద నిరుద్యోగులకు ప్రతినెల మూడువేలు ఇస్తూ"పూర్ టూ రిచ్" పథకంతో పేదలకు సంపన్నులు చేయడమే టీడీపీ లక్షమని అన్నారు.టీడీపీ-జనసేన కలిసి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన పథకాల ప్రచారం ఉమ్మడిపోరుతో ఇంటింటి బాట చంద్రబాబుమాట నినాదంతో ఉవ్వెత్తున ఎగసింది.జనసేన నాయకులు దినేష్,రవి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న వైకాపా కు ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని,అభివృద్ధిలో ప్రపంచంలోనే గుర్తిం పుపొందిన చంద్రబాబు చరిత్రను చరిపే యాలను కొన్న వైసీపీ కు చరమగీతం పాడాలను పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మేడా ,మున్సిపల్ ఛైర్మన్

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఈరోజు రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మరియు రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఓపి వద్దకు వెళ్లి రోగులతో మాట్లాడి ఇక్కడి వైద్యులు రోగులకు సరైన వైద్యం అందిస్తున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను ఎక్రే యూనిట్ను తనిఖీ చేశారు. ఎక్రే యూనిట్లో ఎక్రే తీసే సమయంలో రోగి బెడ్ పైన కవర్ కూడా లేకపోవడంతో ఎక్రే అసిస్టెంట్ను కనీసం బెడ్ కవర్ కూడా లేకున్నా రోగులను బెడ్‌పై పడుకోబెట్టి ఎక్రే ఎలా తీస్తున్నారని ప్రశ్నించారు ఇలా తీస్తే రోగులకు ఇన్ఫెక్షన్ వస్తుందని మందలించారు వెంటనే పద్ధతి మార్చుకోవాలని సూచించారు. గర్భవతులకు స్కానింగ్ సెంటర్ లేదని పలువురు మహిళలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆసుపత్రి సూపర్ పిలిపించి స్కానింగ్ సెంటర్ కు ప్రతిపాదనలు పంపించాలని నేను వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు శాఖ డైరెక్టర్ గుల్జార్ భాష ,మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు హస్తవరం ఉమా మహేశ్వర్ రెడ్డి, రాజంపేట పట్టణ జెసిఎస్ కన్వీనర్ వద్దే రమణ, సీనియర్ వైసిపి నాయకులు శరత్ కుమార్ రాజు, హాస్పిటల్ డైరెక్టర్ జాకీర్, పోలి మురళి రెడ్డి , శంకర్ శెట్టి పట్టణ సిఐ మద్దయ్య ఆచారి, ఎస్సై ప్రసాద్ రెడ్డి, లతోపాటు వైద్యులు వైద్య సిబ్బంది, వైసిపి నాయకులు పోలి మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిధులు నికరజలాల సాధనకై జరుగుతున్న నిరసన దీక్షలను జయప్రదం చేయండి



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సమితి పిలు పులో భాగంగా ఈనెల 20, 21న విజయవాడలో కృష్ణా జలాల పునః పంపిణీలో రాష్ట్రానికి కేంద్రం చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ 30 గంటల దీక్షలకు ప్రజలు విరివిగా హాజరుకావాలని సిపిఐ బద్వేల్ మండల కార్యదర్శి తెలిపారు.శనివారం బద్వేల్ మండలం రూరల్ ప్రాంతంలోని తిమ్మరాజు పల్లెలో గోడపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఇమ్మానుయేలు మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే తన తండ్రి ఆశయాలైన నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి గ్రామానికి త్రాగునీరు ప్రత్యేకంగా సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని నమ్మ పలికి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటిన పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు, పంట కాలవలు పూర్తి చేయ లేకపోయారన్నారు. నీటి ప్రాజెక్టులపైఅన్యాయం జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పల్లెత్తు మాట మాట్లాడకపోవడం దౌర్భాగ్యం అని వ్యక్తిగత ప్రయో జనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయో జనాలను తాకట్టు పెడుతున్నా న్నారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదు కాక 448 మండలాలలో కరువు విలయతాండవం చేస్తున్నదని భూగర్భజలాల గణనీయంగా పడిపోతు న్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నికర జలాలు కలిగిన కేసి కెనాల్ ఆయకట్టు స్థిరీకరణ కోసం ఉద్దేశించిన రాజోలు రిజర్వాయర్ అటకెక్కిం దన్నారు జిల్లాలో అనేక సమస్యలు వెంటాడుతున్న ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను పక్కకు నెట్టి వారి సొంత ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని వారు వాపోయారు పెండింగ్లో ఉన్న నీటిపారుదలప్రాజెక్టులు,పంట కాలువల నిర్మాణానికి త్రాగునీటిఎద్దడినివారణకుప్రత్యేకబడ్జెట్ కేటాయిం చాలన్నారు.నిధులునికరజలాల సాధనకై జరుగు తున్న30గంటలనిరసనదీక్షలనుజయప్రదం చేయా లనివారుప్రజలకు పిలుపునిచ్చారు.పాల్గొన్న వారు నాయకులు ఓబయ్య రఘు రమేష్ పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వెస్ట్ బెంగాలీ యువకునికి తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో వెస్ట్ బెంగాల్ యువకుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన శుక్రవారం రాత్రి బి.కొత్తకోట మండలంలో జరిగింది. ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు.. అస్సాం రాష్ట్రం వెస్ట్ బెంగాల్, కల్చారకు చెందిన హబీల్ ఉద్దీన్ కుమారుడు రబిఉల్ (21) బతుకుదెరువు కోసం బి.కొత్తకోటకు వచ్చి స్థానికంగా ఉన్న ఓ వెల్డింగ్ షాపులో పనిచేస్తున్నాడు. ఈ క్రమములో యజమాని ఆదేశా లతో పొరుగు గ్రామానికి వెళ్లి బైక్ లో మెటీరియల్ తీసుకు వస్తుండగా, మార్గ మధ్యంలోని పిటిఎం రోడ్డులో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించిపోయి బైకు అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా, డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నాడు. ఘటనపై బి కొత్తకోట ఎస్సై రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## రెడ్డమ్మ తల్లికి వేలంపాటల వలన రూ 8,82,200 లు ఆదాయం



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ,గుర్రం కొండ మండలం, చెర్లోపల్లి గ్రామంలో వేంచేసియున్న రెడ్డెమ్మ తల్లి దేవస్థానమునకు సంబంధించి టోల్గేట్, కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకొనుట, టీ, టిఫిన్ హోటల్ పెట్టుకొనుట,శ్రీ అమ్మవారికి భక్తులు సమర్పించినవస్త్రాలసేకరించుకొనుట,కూల్‌డ్రింక్స్ఐస్ క్రీమ్స్ అమ్ముకో నుట,ల్యామినేషన్ ఫొటోలు బొమ్మలు అమ్ముకునే హక్కులకు బహిరంగ వేలంపాటదేవదాయశాఖతనిఖీఅధికారిరవికిరణ్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణ లోనిర్వహించడంజరిగినది.ఈవేలంపాటలవలనరూ 8,82, 200లు ఆదా యముసమకూరినది.ఈమొత్తాన్నిసప్తగిరిగ్రామీణబ్యా ంకు వాయ ల్పాడునందుజమ చేయబడునని ఆలయ ఈఓ మంజుల తెలియజేశారు.

## విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించినట్లు దువ్వూరు గ్రంథాలయాధికారి కె శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులో జాతీయ గ్రంథాయ 56వ వారోత్సవాల సందర్భంగా మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు ఆటల పోటీలు నిర్వహించారు. దువ్వూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, అలాగే శ్రీ శిరిడి సాయి హై స్కూల్ కు చెందిన విద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొన్నారు అని శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులకు కబాడీ, రన్నింగ్, మ్యూజిక్ చైర్స్, కోకో , వంటి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యా ర్థులకు గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు రోజు బహుమతులు అందజేయడం జరుగుతుందని గ్రంధాల అధికారి తెలిపారు.



### బాలల హక్కుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా

# ప్రభుత్వ బాలుర గృహం విజిట్ ,న్యాయవిజ్ఞాన సదస్సు



**కడప మేజర్‌న్యూస్ :** ఎం.ప్రదీప్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారు కడప నగరం గుర్రాల గడ్డ నందుగల ప్రభుత్వ బాలుర గృహంను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. నేటి బాలలే రేపటి పౌరులు, విద్య హక్కు, నైతిక విలు వలు, రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, జాతీయ జెండా, జాతీయ గీతం, రాజ్యాంగ సంస్థల పట్ల గౌరవం మొదలగు అంశాల పట్ల అవగాహన కలిగించారు, తల్లిదండ్రులు గురువులు పిల్లల ఆరోగ్య విషయాల పట్ల అభ్యసించే విద్య పట్ల తగు జాగ్రత్తలు వహిస్తూ ఉన్నప్పుడు వారు ఉన్నత శిఖరాలు అధిరోహిం చడానికి వీలవుతుంది. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహ పూర్వక న్యాయసేవలుపథకం 2015 గురించి వివరించారు. బాలలందరికి ఉచిత న్యాయ సహాయం అందజేయ బడుతుంది. పిల్లల ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా హక్కు చట్టం 2019 ని వివరించారు. జువెనైల్ జస్టిస్ ఆక్ట్ గురించి వివరించారు, లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ గురించి వివరించారు, ఫోక్సో చట్టం గురించి వివరించారు, పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరో హించాలి, చదివిన సంస్థకు, తల్లిదండ్రు లకు మంచి పేరును తీసుకుని రావాలి, టోల్ ఫ్రీ నెంబర్లైన 100, 1098 పైన అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్ర మంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీ సాంబ శివరావు, చిల్డ్రన్ హోమ్ సూపర్డెంట్ శ్రీ వీరయ్య, డిప్యూటీ సూపరిండెంట్ శ్రీ దేవరాజు, కేసు వర్కర్ శ్రీ సుదర్శన్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ విద్యార్థులుపాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ బాలుర గృహం వంటశాలను పరిశీలించడం జరిగినది. మధ్యాహ్నం భోజన మెనూను పరిశీలించారు.

# కులగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### జిల్లా జేసీ జి. గణేష్ కుమార్ - కులగణనపై విస్తృత ప్రచారం కల్పించాలి

**కడప, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కులగణన- 2023 జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్‌జి.గణేష్‌కుమార్‌తోపాటు.. డిఆర్వో గంగాధర్ గౌడ్, రాష్ట్ర పీఆర్ ఆర్డీ సలహాదారు నాగార్జున రెడ్డి, రాష్ట్రమైనారిటీ వెల్ఫేర్ సలహాదారు ఎస్. మహ్మద్ బాగ్దాదీ హుసేన్, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ చైర్ పర్సన్ జింకా విజయ లక్ష్మి, రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్ పర్సన్ జి.రమణమ్మ, రాష్ట్ర మైనార్టీ కమిషన్ డైరెక్టర్ హిదాయతుల్లా, రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గజ్జల వెంకట లక్ష్మి, రాష్ట్ర పూసర్ల కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పి.విజయకుమారి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం, రాష్ట్ర గాండ్ల కుల కార్పొరేషన్ డైరెక్టర్ గాయత్రి, దేవంగాకార్పొరేషన్‌డైరెక్టర్ నరసింహులు తదిత రులు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పెద్ద కార్యక్రమం కులగణన కార్యక్రమం అన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లబ్ది.. అర్హులైన వారందరికీ చేరాలనే సదుద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగు తోందన్నారు. కుల ధృవీకరణ పత్రాలు లేక.. అర్హత ఉన్నా కొందరు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పొంద లేకపోతున్నారని.. క్షేత్ర స్థాయిలో ఈ సమస్యలన్ని ంటినీ పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోందన్నారు. ప్రతి ఒక్క హౌస్ హోల్డ్, వారి కుటుంబం సామాజిక, ఆర్థిక స్థితి, వారి కులవృత్తి, వారి విద్యా అర్హత తెలుసుకుని ప్రభుత్వ పథకాలు ఎంతవరకు ఉపయోగిం చుకోగలుగుతున్నారు ? సమాజంలో అన్నికులలకు సమా నత్వం తీసుకురా వాల్సి ఉండడం.. లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కులగణన చేపట్టడం జరుగుతోంద న్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటి ంటికి వచ్చి క్యాస్ట్ సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. కులగణనపై అధికారులు, సచివాలయ సిబ్బంది విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, కడప, జమ్మలమడుగు,పులివెందులఆర్డీవోలుమధు సూధర్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీపీవో వెంకట్రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిటిడబ్ల్యుఓ, ఎస్సి కార్పొరేషన్ ఈడి డా. హెచ్. వెంకట సుబ్బయ్య, జిల్లాబీసీ వెల్ఫేర్ అధికారి, మైనార్టీ కార్పొరేషన్ ఈడి డా. వి.బ్రహ్మయ్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఇమ్రాన్, వివిధ కులాల కార్పొరేషన్ డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# గుంతలు ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన, సియం జగన్

### రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాంద్



**పుల్లంపేట మేజర్ న్యూస్ :** శనివారం సాయంత్రం ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు అసెంబ్లీ నియోజకవర్గం లొ పుల్లంపేట మండలం నందు గౌరవ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పి ఏ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం తలపెట్టడం జరిగింది ఈ రాష్ట్రాన్ని గుంతలు ఆంధ్రప్రదేశ్ గా మార్చిన ఈ ప్రభుత్వానికి అయ్యేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ చెన్నై స్టేట్ హైవే పుల్లంపేట గ్రామ సమీపాన పుల్లంగేరు పైన నిర్మించబడ్డ బ్రిడ్జి దుస్థితి చాలా దారుణమైన పరిస్థితుల్లో ఉంది ఈ విషయమై లైవ్ ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాము ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నటువంటి ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాలలో ఏమాత్రం అభివృద్ధి నచ్చని రాష్ట్రంగా ఈ రాష్ట్రము ఈ రాష్ట్రాన్ని పరి పాలి స్తున్నటువంటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం. ప్రజలు గమనించాలి ఈ రాష్ట్ర రోడ్ల దుస్థితి చాలా దారు ణంగా ఉంది ప్రయాణికులు నరకం చూస్తున్నారు ప్రాణాలు గుప్పెట్లో పెట్టి ప్రయాణం చేస్తున్నారు మరి అధిక బరువు తీసుకెళ్తున్న లారీలు డ్రైవర్లు ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయంతో ప్రమాణ వ్యవస్థను నడుపుతున్నారు ఈ దుస్థితి రావడానికి కారణమైన ఈ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి రావాలని జనసేన పార్టీ ఈ యొక్క సోషల్ మీడియా క్యాంపైను ఈరోజు రేపు పూర్తిగా ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టుతుందని తెలియజేస్తున్నాం . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జ్ సయ్యద్ ముకరం చాన్. వర్ధన్న గారి ప్రసాద్ సింగనమల రామ్మూర్తి అల్లం రమేష్ వెంకట్రాయలు కంబాల సురేష్ రాఘవ మహేష్ మండల వ్యాప్తంగా చాలా మంది జనసైనికులు పాల్గొన్నారు

# మా నమ్మకం నువ్వే జగనన్న..షెడ్యూల్ విడుదల

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం పరిధిలోని అన్ని గ్రామ సచివాల యములలో 20.11.2023 తేదీ నుండి "మా నమ్మకం నువ్వే జగనన్న" కార్యక్రమం నిర్వహించ బడును. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకముల లబ్ది ఫలములు వివరములు కలిగిన డిస్ ప్లే బోర్డు ను ఆవిష్కరిం చడం ప్రజలకు ప్రభుత్వ సందేశము వివరించడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ వివరములు :ఈ నెల 20 కదిరినాధునికోట,21 గూడుపల్లి, 22 చౌడ సముద్రం,23 బురకాయలకోట-2ఇతర సచివాల యములలో కార్యక్రమ వివరములను తదు పరి ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు అందరికీ తెలియ జేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమ మునకు ఎంపీపీ సాయిలీలా ఉమా మహేష్, జడ్పీటీసీ మోహన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు సుమిత్ర,మల్లికార్జున , మండలంలోని ఎంపీ టీసీలు , కో ఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయతీల సర్ప ంచ్లు,డైరెక్టర్ , సింగల్ విండో ఛైర్మన్, గౌరి శంకర్ రెడ్డి , మార్కెట్ యార్డు ఛైర్మన్ రజనీ సురేంద్ర , రైతుభరోస కేంద్రాలు ఛైర్మన్ జీవిఎస్ రెడ్డి, సచి వాలయ సిబ్బంది, వాలంటీర్స్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఎంపిడీఓ విలేకరులకు తెలిపారు.

## వీధికుక్కల దాడుల్లో ఇద్దరికీ తీవ్ర గాయాలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** వీధి కుక్కల దాడులు ప్రజలకు కలవర పెడుతోంది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధికుక్కలు రోజు రోజుకు వీరంగం సృష్టిస్తున్నాయి. శనివారం సాయంత్రం స్థానిక భరత్ నగర్ ప్రాంతానికి చెందిన అర్షద్ అలి(38), శ్రీరాములు(58) అనే వ్యక్తులు తమ పనుల నిమిత్తం, తిరిగి ఇంటికి వస్తున్న నేపథ్యంలో ఎమ్ఎమ్ఆర్ కళ్యాణ మండపం వద్ద వీధి కుక్కలు వారిపై దాడి చేశాయి. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వార్డు సభ్యుడు సురేంద్ర చొరవ చూపి వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిక్షించి ప్రథమ చికిత్స అందించారు. ఈమధ్య కాలంలో వీధి కుక్కల దాడులు ఎక్కువ య్యాయని, పట్టణంలోనీ అనేక చోట్ల ఎక్కడపడితే అక్కడ స్వైర విహారం చేస్తున్నాయని స్థానిక ప్రజల నుంచి పెద్ద విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని వీధి కుక్కల దాడుల నుంచి కాపాడాలని, ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గుంతల రోడ్లతో నా అభివృద్ధి

### జనసేన పార్టీ సమన్వయకర్త రామ్ సిద్దు..



**వల్లూరు మేజర్‌న్యూస్:** అద్వాన స్థితిలో గుంతలమయంగా ఉన్న రోడ్లలో ప్రయాణించాలంటే వా హనదారులకు ఇబ్బంది కరంగా మారినపట్టించుకునే వారు లేరని కమలాపురం నియోజ కవర్గ జనసేన పార్టీ సమన్వ యకర్త రామ్ సిద్దు అన్నారు, శనివారం గుంతల మాయగా ఉన్న రోడ్డును సెల్ఫీ ద్వారా ప్రజలకు చూపించారు, వల్లూరు మండలంలోని రోడ్ల దుస్థితిపై తెలియజేశారు, జనసేన టిడిపి పార్టీల ఉమ్మడి సాధ్యంలో గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది అంటూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్ర మం నిర్వహించారు, గత ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధి జరిగిందన్నారు, వైసీపీ ప్రభుత్వంలో కనీసం రోడ్లపై ఏర్పడిన గుంతలు కూడా పూడ్చ లేదన్నారు,ప్రధానగ్రామీణ రోడ్లు ఇంకా అద్వాన స్థితిలో ఉన్నాయన్నారు..

## శ్రీ గీతాశ్రమంలో సనాతన ధర్మంపై ప్రవచనాలు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక గాంధీ రోడ్డు గీతాశ్ర మంలో నిర్వహిస్తున్న నామా ఎరుకలయ్య స్వామి ఆరాధ నోత్సవాలలో భాగంగా శని వారం విద్వాన్ స్పెషల్ జ్యూడి షయల్ మెజిస్ట్రేట్ పసుపుతోటి శంకర్ చే సనాతన ధర్మం దానిని కాపాడుట మనధర్మం అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించారు. అనంతరం శ్రీ నామా ఎరుకలయ్య శ్రీ నామ కమలాక్షుమ్మ ఆరాధన ఉత్సవాల సంధర్భంగా శ్రీ కృష్ణ గీతాశ్రమం నందు 1000 మందికి అన్నదానం నిర్వహించారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** రైల్వే పట్టాల పై చనిపోయిన మోతాది శ్రీనివాసులు(47) అనే వ్యక్తిని ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు ఉంచగా వారి బందువులు అంత్యక్రియలు చేయ డానికి ఎవరు రాకపోవడంతో హాస్పి టల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిఇఒ మల్లికార్జున, కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు కే.సుమన్ బాబు, డి.శ్రీరామ్, సుబహన్, భాష, తదితరులు పాల్గొన్నారు.